

## మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ సిటీ నవంబర్ 12 ప్రభాతవార్త


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 13, నవంబర్ 2025 16 పేజీలు


# తేడా వస్తే.. ఉపేక్షించేది లేదు




**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

- యుద్ధప్రాతిపదికన మేడారం పనులు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు
- నాణ్యతపై రాజీ పడవద్దని అధికారులకు హెచ్చరిక
- మేడారం అభివృద్ధిపై సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్న పొంగులేటి
- జాతీయ పండుగగా మేడారం జాతరను గుర్తించాలన్న మంత్రి కొండ సురేఖ
- గిరిజనుల ఆచారాలు సాంప్రదాయాలకు ప్రతీకగా అభివృద్ధి పనులు : మంత్రి సీతక్క

ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

మేడారం మహా జాతర అభివృద్ధి పనులను బుధవారం రెవిన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్

2 లో..

# సిమ్మింగ్ ఫూల్ కాదు.. వరంగల్ బస్టాండే

- మూడేళ్లుగా పెండింగ్ లో బస్టాండ్ నిర్మాణం
- ఏళ్ళు గడుస్తున్నా వరంగల్ ప్రజలకు తప్పని తిప్పలు
- మంత్రి ఇలాకాలో అడుగు పడని అభివృద్ధి
- ప్రజలకు వసతులు అడవిలో కాచిన వెన్నెలేనా

**వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త :** అన్నీ ఉన్నా అలుడినోట్లో శని ఉన్నట్టుగా మారింది వరంగల్ ప్రాంత ప్రజల పరిస్థితి. పాత భవనాన్ని తొలగించి నూతన భవనాన్ని నిర్మించే క్రమంలో రెంటికి చెడ్డ రేవడిలా మారింది. ఎండనక వాణనక నిలువ నీడలేక ప్రయానికులు అష్ట కష్టాలు పడుతున్నారు. నిధులు ఉన్న నిర్మాణం ఆలస్యం కావడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సామాజిక వేత్తలు, ప్రతిపక్ష నేతలు నిరసనలు చేసినా అభివృద్ధి నత్త నడకేనా అని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారం కట్టబెట్టింది ప్రజా సంక్షేమానికని ప్రజల సంక్షేమ అభివృద్ధి మర్చిపోవద్దన్న డిమాండ్స్ వినిపిస్తున్నాయి.

2 లో..



# భానుతేజ పట్టాపై.. ఉన్నతాధికారుల.. ఆరా..?

- అక్రమ పట్టా వ్యవహారంతో ఉలిక్కిపడ్డ రెవెన్యూ శాఖ...
- ఫేక్ డాక్యుమెంట్స్ తో భానుతేజ పట్టా పొందిన వైనంపై విచారణకి ఆదేశాలు...?
- ఫేక్ డాక్యుమెంట్ సృష్టికర్తలకు వార్త కథనాలతో వణుకు




2 లో..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త

మంగపేట మండలం పూరేడుపల్లి రెవిన్యూ గ్రామ పరిధిలో 1/70 చట్టం, రెవిన్యూ చట్టాలకు విరుద్ధంగా భానుతేజ భాగస్వామ్య పద్ధతిలో అక్రమంగా పట్టా పొందిన విషయంపై ప్రభాత వార్త ప్రచురించిన కథనానికి రెవిన్యూ శాఖలో కదలిక వచ్చింది. జిల్లాస్థాయి రెవిన్యూ శాఖ అధికార యంత్రాంగం భానుతేజ పట్టా పొందిన వ్యవహారంలో





## తేడా వస్తే ఉపేక్షించేది లేదు

(మొదటి పేజీ తరువాయి..)

కుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లతో విస్తృతంగా మేడారంలో పర్యటించి , అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఈ పర్యటనలో మంత్రులతోపాటు చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కేఎస్ శ్రీనివాసరాజు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి శబరిష్, అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ తదితర అధికారులు పాల్గొన్నారు.మేడారంలో మంత్రుల ప్రత్యేక పూజలు....మేడారం చేరుకున్న మంత్రులు ముందుగా అమ్మవార్లను దర్శించుకుని సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేడారం హరిత కాకతీయ హోటల్లో ఉన్నతస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అభివృద్ధి పనుల పురోగతిని వివరంగా సమీక్షించారు. మేడారం సమ్మక్క-సారలమ్మ దేవాలయ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి డిసెంబర్ 20 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను



ఆదేశించారు.నాణ్యతపై రాజీ లేదు...తేడా వస్తే ఉపేక్షించేది లేదు.. అధికారులకు మంత్రి పొంగులేటి వార్నింగ్.మేడారం అభివృద్ధి పనులు రాష్ట్రానికి ప్రతిష్ఠాత్మకం అని, ఏ పని అయినా నాణ్యతతో ఉండాలని, తేడా వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించమని, ప్రాకారం లోపలి సివిల్ పనులు, గద్దెల నిర్మాణం, ప్రధాన ద్వారాలు, వాచ్ టవర్లు, సీసీ రోడ్లు, గ్రీనరీ, ప్లాంటేషన్ పనులు సమాంతరంగా కొనసాగించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గ్రానైట్ వంటి అవసరమైన మెటీరియల్ను వేగవంతంగా తెప్పించి, పనులు రాత్రింబవళ్లు కొనసాగించాలని, అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు.రోడ్ల నిర్మాణం, డివైడర్లు, ప్లాంటేషన్ పనులు ఒక నెలలోపు పూర్తి కావాలని స్పష్టం చేశారు. మాస్టర్ ప్లాన్లో భాగంగా క్యూ లైన్ షెడ్లు, రోడ్ల విస్తరణ, గద్దెల వద్ద భక్తుల సామర్థ్యాన్ని 3 వేల నుండి 10 వేలకు పెంచే చర్యలు చేపట్టాలని,19 ఎకరాల భూసేకరణను వేగవంతం చేయాలని తెలిపారు. జంపన్నవాగు పై చెక్డ్యామ్లు, శాశ్వత బస్ స్టేషన్, పర్యాటక సుందరీకరణ ప్రతిపాదనలు తక్షణమే సిద్ధం చేయాలని,మల్లంపల్లి, కటాక్షపూర్ వంతెన పనులు డిసెంబర్ 15 నాటికి పూర్తవ్వాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మేడారం అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి అని, జాతర ప్రారంభానికి రెండు వారాల ముందుగానే అన్ని పనులు పూర్తి చేస్తాం అని, ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తాం అని తెలిపారు. భవిష్యత్లో 10 కోట్ల మంది భక్తులు సౌకర్యంగా దర్శనమందుకునేలా మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లు వివరించారు. మేడారం అభివృద్ధి పనులు రాబోయే 200 సంవత్సరాలకు నిలిచిపోయేలా శాశ్వతంగా జరుగుతున్నాయని, ఎంత వ్యయం అయినా వెనకడుగు వేయమని ఆయన స్పష్టం చేశారు.ఈ నెల 22న మళ్లీ సమీక్ష చేస్తాం. అప్పటికి పనులు పూర్తవ్వాలి అని ఆయన హెచ్చరించారుజాతీయ పండుగగా మేడారం జాతరను గుర్తించాలి.మంత్రి కొండ సురేఖ.మేడారం జాతర నిర్వహణలో గతంలో లేని అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం చేపడుతోంది అని, రాష్ట్ర పండుగగా గుర్తించిన మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని, చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి కొనసాగుతోంది రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ వివరించారు. గిరిజనుల ఆచారాలు సాంప్రదాయాలకు ప్రతీకగా అభివృద్ధి పనులు. మంత్రి సీతక్క.గిరిజనుల ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా గద్దెల పునరుద్ధరణ జరుగుతోంది అని, గిరిజనుల ఆత్మగౌరవం దెబ్బతినకుండా పనులు కొనసాగిస్తున్నామని, మరికొద్ది రోజుల్లో గద్దెల ప్రాంతం కొత్త రూపాన్ని సంతరించుకుంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కవివరించారు. మేడారం పర్యటన అనంతరం సాయంత్రం 3:40 గంటలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కేఎస్ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.హరీష్ హెలికాప్టర్లో హైదరాబాద్కు బయలుదేరారు.



## స్విమ్మింగ్ పూల్ కాదు... వరంగల్ బస్టాండే..?

(మొదటి పేజీ తరువాయి..)

### ఏకైక బస్టాండ్



ఉత్తర భారతదేశంలో రైల్వేస్టేషన్ బస్ స్టాండ్ కూరగాయల మార్కెట్ సౌకర్యం ప్రజలకు ఒకే చోట అందుబాటులో ఉన్న ఏకైక అవకాశం వరంగల్ ప్రజలకు దక్కింది. జిల్లా నుండి దేశ నలుమూలల వరంగల్ బస్టాండ్ నుండి బస్సులు అందుబాటులో ఉన్నాయని అలాంటి వరంగల్ పై చిన్నచూపు మంచిది కాదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలపై నిమ్మకు నీరెత్తని ప్రజా ప్రతినిధులపై నగర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైల్వేస్టేషన్, బస్టాండ్, కూరగాయల మార్కెట్ ఒకే చోట ఉండడం ప్రయాణీకులకు వసతులు లేకపోవడంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ నిర్మాణం పనులు మధ్యంతరంగా నిలిచి పోవడంతో వర్షాకాలం నీరుతో చెరువును తలపిస్తుందని ప్రజలు వక్రీకరిస్తున్నారు. రాత్రి పగలు ప్రయాణించే ప్రయాణికులకు జరగరాని ప్రమాదాలు జరుగుతే ఎవరు కారకులని ప్రశ్నిస్తున్నారు.

### మంత్రి ఇలాకాలో

వరంగల్ బస్టాండ్ నిర్మాణం మంత్రి ఇలాగా రెండు మూడేళ్ల సమయం తీసుకోవడం శోచనీయమని నగర వాసులు చర్చించు కుంటున్నారు. గత రెండు మూడు ఏళ్లుగా నూతన బస్టాండ్ నిర్మాణంలో భాగంగా ప్రజలు ఇబ్బందులు ఎదురు కుంటున్నారు. ప్రభుత్వాలు మారినా ప్రజల కష్టాలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదని వాపోతున్నారు. మరో రెండేళ్లయితే ప్రభుత్వ కాలమే ముగుస్తుందని ఇక అభివృద్ధి ఎప్పుడని చర్చించుకుంటున్నారు. తక్షణమే నత్త నడక నడుస్తున్న బస్టా నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తున్నారు. మంత్రికి శాశ్వత అభివృద్ధి చేసానని చెప్పుకోవడానికి చూపెట్టు కోడానికి ఇలాంటి చారిత్రాత్మిక నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలని సామాజికవేత్తలు మేధావి వర్గం రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## భానుతేజ పట్టాపై ఉన్నతాధికారులు ఆరా..?

(మొదటి పేజీ తరువాయి..)

సమర్పించిన డాక్యుమెంట్స్ పై క్షేత్రస్థాయిలో విచారణకు ఆదేశించినట్టు తెలుస్తుంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగపేట మండల తహశీల్దార్ కార్యాలయం నుంచి కూడా భానుతేజకి నోటీసులు పంపనున్నట్లు సమాచారం ఉంది.పూరేడుపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో ఇతరుల ఆధ్వర్యంలో ఉన్న పట్టా భూమి భానుతేజ తన పేరుపై మార్పిడి చేసుకునే క్రమంలో తహశీల్దార్ కార్యాలయంలో అందజేసిన సపోర్ట్ డాక్యుమెంట్స్ పై విచారణ చేపట్టి,అక్రమంగా అడ్డదారిలో వారసత్వం, భాగస్వామ్య పద్ధతి కొరకు తప్పుడు ధృవపత్రాలు అందజేసి పట్టా భూమి పొందిన వైనంపై క్రిమినల్ చర్యలకి కూడా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ ఆదేశాలు ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం .భాను తేజ పట్టా మార్పిడి విధానం 1/70 చట్ట విరుద్ధం.1/70 చట్ట విరుద్ధంగా ,రెవిన్యూ అధికారులను పట్టా మార్పిడిలో మాయ చేసిన విధానం మోస పూరిత విధానంగా తెలుస్తుంది.1/70 చట్ట విరుద్ధంగా ఇతరులకు పట్టా మార్పిన పద్ధతి చెల్లదు.అట్టి భూమి 1/70 చట్టం ప్రకారం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని చట్టం చెబుతుంది.చట్ట వ్యతిరేకతకు పాల్పడిన వారిపై మండల మేజిస్ట్రేట్ చర్యలు తీసుకునేవిధంగా చట్టంలో ఉన్నట్టు తెలుస్తుంది.అట్టి భూమి ఏజెన్సీ చట్టం ప్రకారం రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకుంటుందా...ఆ అక్రమార్కుల పై చర్యలకు ఆదేశిస్తుందా వేచి చూడాలి..

# మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించాలి

మాదక ద్రవ్యాల రవాణా నియంత్రణ నివారణ పట్ల అవగాహన కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదఅధికారులకు సూచించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జిల్లా నార్కోటిక్ కమిటీ సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. పాఠశాలలు, కాలేజీల, ప్రాంగణంలో విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాల విక్రయ దారులను కనిపెట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో స్ఫూర్తి కార్యక్రమంలో నార్కోటిక్ అధికారులను భాగంచేసి విద్యార్థిని విద్యార్థులకు అవేర్నెస్ కల్పించాలని అన్నారు. ప్రస్తుత విద్యార్థులు రేపటి బావిభారత పౌరులుగా తీర్చిదిద్దుటకు విద్యాలయాలు, సమాజం మంచి మార్గం నిర్దేశకాలు అవ్వాలని, అందుకు సంబంధిత శాఖల అధికారులు, టీచర్లు, తల్లిదండ్రులు బాధ్యత తీసుకొని రోజువారి దినచర్య ఆధారంగా వారి ప్రజ్ఞను అంచనావేసి భవిష్యత్ తరాలకు. వారసులుగా తీర్చి దిద్దాలని పేర్కొన్నారు. జిల్లాలోని ట్రాన్స్పోర్ట్ శాఖలు రైల్వే బస్సు స్టాండ్స్ ఏరియాలను తరచూ పోలీసులు



పెట్రోలింగ్ చేసినట్లు అయితే మత్తు పదార్థాల నివారణ అరికట్టవచ్చున్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం మత్తు పదార్థాలు రవాణా లో పెట్రోలింగ్ చేయాలని స్కూల్స్ కాలేజీలలో తరచూ అవేర్నెస్ కల్పించాలని డీసీపీ ఈస్ట్ జోన్ అధికారి అంకిత్ కుమార్ సక్వాల్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఏసిపి వరంగల్ శుభం, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట ఏసీపి నరసయ్య, బి.రమేష్ చందర్, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ ప్రకాష్, డాక్టర్ భరత్ కుమార్ సైకాలజిస్ట్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాంనగర్‌లో దొంగల హల్ చల్

ప్రభాతవార్త సుబేదారి:



హనుమకొండ రాంనగర్ ప్రాంతంలో దొంగల ముఠా హల్ చల్ సృష్టించింది. తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు యత్నించిన ఘటన ఈరోజు చోటుచేసుకుంది.రాంనగర్ నివాసి మూదు ఎల్ల కుమార్ స్వామి రైల్వే ఉద్యోగి కాగా, ఆయన భార్య రజిత అంగన్‌వాడీ టీచర్. ఉదయం 9 గంటలకు ఇద్దరూ డ్యూటీకి వెళ్లగా, సాయంత్రం 6 గంటలకు ఇంటికి చేరుకున్న రజిత తాళం పగలగొట్టబడినట్లు గమనించి వెంటనే సుబేదారి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న క్లూస్ టీం తో వెంటనే సుబేదారి ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ !! ప్రజలందరూ తమ ఇళ్ల వద్ద మరియు కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనబడితే వెంటనే పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని కోరారు.దర్యాప్తు కొనసాగుతోంది: ఘటన స్థలానికి సుబేదారి పోలీసులు మరియు క్లూస్ టీమ్ చేరుకుని ఆధారాలను సేకరిస్తున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

## టిప్పర్ ఢీకొట్టి వ్యక్తి మృతి : ఎస్సై రమేష్‌బాబు

నెల్లికుదురు,నవంబర్ 12,ప్రభాతవార్త



గ్రీన్‌ఫీల్డు హైవేకు సంబంధించిన టిప్పర్ ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతిచెందినట్లు స్థానిక ఎస్ఐ చిర్ర రమేష్‌బాబు తెలిపారు.బుధవారం స్థానిక పోలీసు స్టేషన్లో ఎస్సై విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన మృతుడు వనగండ్ల నరేష్ (28) వృత్తి ప్లంబర్ తన మోటారు సైకిల్‌పై తమ వ్యవసాయ భూమి వద్దకు గ్రీన్‌ఫీల్డు హైవేపై వెళ్తుండగా,అదే రోడ్డుపై అతివేగంగా వస్తున్న టిప్పర్ డ్రైవర్ అజాగ్రత్త,అతివేగంతో టిప్పర్‌ను వెనుకకు తీస్తున్న క్రమంలో బైక్‌పై వెళ్తున్న నరేష్‌కు తగలడంతో కిందపడి కుడికాలుకు రక్తస్రావంతో కూడిన తీవ్రగాయాలు కావడంతో అస్పత్రికి తరలించగా, పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లుగా మృతుని భార్య వనగండ్ల మరియా తన భర్త మృతికి కారణమైన గ్రామం ఇనుగుర్తికి చెందిన టిప్పర్ డ్రైవర్ కొరివి కోటిపై చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.



## మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కుమారుడి ఆత్మహత్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి పట్టణంలో బుధవారం తీవ్ర విషాదం. చోటు చేసుకుంది.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప సురేందర్ దంపతుల కుమారుడు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విశ్వతేజ (17) బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే... కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ లో అడ్మిషన్ పొంది ప్రస్తుతం పెద్దపల్లి ట్రినిటీ కళాశాలలో చదువుతున్న విశ్వతేజ, మంగళవారం రాత్రి హాస్టల్‌కు వెళ్లనని తల్లిదండ్రులతో గొడవపడి,వారు మందలించారనే మనస్తాపానికి గురై ఇంటి నుంచి వెళ్లిపోయాడు.బుధవారం పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని బంధం పల్లి శివారులో స్విమ్మింగ్ కోసం పెద్దపల్లి పట్టణం నుండి యువకులు వ్యవసాయ బావి దగ్గరకు రాగా మృతుడి చెప్పులు,సెల్ ఫోన్ కనిపించడంతో అనుమానం రావడంతో పెద్దపల్లి పోలీసులకు, సమాచారం అందజేశారు.వెంటనే ఎస్సై లక్ష్మణరావు ఘటనాస్థలికి చేరుకొని సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, దాదాపు రెండు గంటలకు పైగా గాలింపు చర్యలు చేపట్టిన అనంతరం వ్యవసాయ బావిలో ఉన్న విశ్వతేజ మృతదేహాన్ని వెలికితీశారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కుమారుడి మరణంతో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్వరూపసురేందర్ దంపతుల రోదనలు మిన్నంటాయి.ఈ విషాద ఘటనతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నిండింది. ప్రజాప్రతినిధులు, బంధువులు కూడా ఘటనాస్థలికి చేరుకుని,శోకార్తులైన కుటుంబాన్ని ఓదార్చారు.విషాద ఘటన తెలుసుకున్న సాంఘిక శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సాంఘిక శాఖచింతకుంట విజయ రమణారావు, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అక్కపాక తిరుపతి, జడల సురేందర్, ఎమ్మెల్యే విజయ రమణారావు సతీమణి విజయ రమణారావుపావని, విశ్వతేజ పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈర్ల స్వరూప సురేందర్ దంపతులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈర్ల స్వరూప సురేందర్ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరుకున్నారు. ఎమ్మెల్యే సతీమణి పావని నాయకులు, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## టిప్పర్ ఢీకొని గొర్రెల మృతి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన పల్లపు మల్లయ్య, వడ్డెర, పెగడపల్లి గ్రామ శివారులో ఉన్న సబ్ స్టేషన్ దగ్గర బుధవారం టిప్పర్ ఢీకొని ఏడు గొర్రెలు అక్కడికి అక్కడే మృతి చెందాయి రెండు గొర్రెలు గాయాల పాలయ్యాయి

## పెళ్లి రోజు నాడే తీవ్ర విషాదం

ఉరి వేసుకొని కాంట్రాక్ట్ కార్మికుడు మృతి

మైటెంక్లయిన్ కాలనీ: ప్రభాతవార్త

కాంట్రాక్ట్ కార్మికుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం 8వ కాలనీలో చోటు చేసుకుంది.స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బండారి శ్రీనివాస్ (42) తాడిచెర్లలోని ఓబీ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికునిగా పని చేస్తున్నాడు. భార్య ఓ ప్రయివేట్ పాఠశాలలో ఉపాధ్యాయు రాలుగా పని చేస్తోంది.అయితే ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో శ్రీనివాస్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాకపోగా మృతుడి భార్య బండారి స్వర్ణలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ పోలీసులు తెలిపారు.




## యాక్సిడెంట్ లో లారీ డ్రైవర్ మృతి

భూపాలపల్లి రూరల్, నవంబర్ 12, ప్రభాతవార్త:



భూపాలపల్లి మండలం రాంపూర్ కమలాపూర్ గ్రామాల మధ్య మంగళవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని రాంపూర్ గ్రామానికి చెందిన పంచగిరి సతీష్ (38) మృతి చెందాడు. భూపాలపల్లి పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భూపాలపల్లి లో తన పని ముగించుకొని బైక్ పై ఇంటికి తిరుగు ప్రయాణంలో వెళ్తుంటే కమలాపూర్ స్మశాన వాటిక దాటిన వెంటనే గుర్తుతెలియని వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా నడిపిన వాహనం ఢీకొట్టడం వల్ల రాజేందర్ కింద పడిపోయి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు 108 అంబులెన్స్ ద్వారా వంద పడకల ఆసుపత్రికి తరలించారు అక్కడ వైద్యులు బుధవారం ఉదయం మరణించినట్లు ప్రకటించారని మృతుడి భార్య స్వర్ణలత ఫిర్యాదు చేశారని ఈ ఫిర్యాదు పై అన్ని కోణాలలో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు భూపాలపల్లి ఇన్స్పెక్టర్ డి నరేష్ కుమార్ తెలిపారు.

## గుర్తు తెలియని శవం లభ్యం

హసన్ పర్తి, నవంబర్ 12, ప్రభాతవార్త.



హసన్ పర్తి మండలంలోని నాగారం చెరువు ఇన్వాల్వ్ వాటర్ లో గుర్తుతెలియని శవం దొరికినట్లు స్థానిక సిఐ చేరాలు తెలిపాడు . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోజూనా మధ్యాహ్నం 2 గంటలకు, నాగారం గ్రామ శివారు లోని రజక సంఘం స్మశాన వాటిక దగ్గర, నాగారం గ్రామ చెరువు ఇన్వాల్వ్ వాటర్ లో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి నీ గుర్తించినట్లు ఆయన తెలిపాడు మృతుడి వయస్సు అందరా 25 సంవత్సరాలుగా తెలిపాడు. మృతుడు చెరువులో పడి చనిపోయి ఉండవచ్చుని అనుమానాలను ఆయన వ్యక్తం చేశాడు . మృతుడు నలుపు రంగులో ఉండి, అందరా 5.6 అడుగులు ఉన్నాడు, నలుపు రంగు జీన్స్ ప్యాంటు, నలుపు రంగు టీషర్టు దరించి ఉన్నాడు. అతని చాతి పై సంతోష్ కమల అని టాటూ ఉంది, కుడి చెయ్యి పై, మెడ ఎడమ వైపు టాటూ ఉంది. ఎడమ చెవి కి కమ్మ ఉండి, మెడలో వెండి గొలుసు ధరించి ఉన్నాడు. చుట్టూ చేపలు పట్టినట్టుగా గాలాలు, ఒక సంచి లో చేపలు ఉన్నాయి. కావునా ఆచూకి తెలిసినా వారు 871 268 5124 ,8712 685 098 నెంబర్లకు తెలియచేయాలని పోలీసులు తెలిపారు

## గంజాయి విక్రయదారులపై కేసు నమోదు

-పట్టణ సీఐ మహేందర్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్,నవంబర్12,ప్రభాతవార్త:

గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం వారు తెలిపిన వివరాల ప్రకారం టౌన్ ఎస్సై అశోక్ సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పత్తిపాకలోని ఓ ఇంటిలో తనిఖీలు చేయగా అక్కడ నలుగురు యువకులు అనుమానాస్పదంగా ఉండి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే సిబ్బంది సహకారంతో వారిని పట్టుకొని విచారించగా వారు ఖమ్మం జిల్లాకు చెందిన సంతోష్‌కుమార్, మహబూబాబాద్ కంకరబోర్డ్ కాలనీకి చెందిన షేక్ షకీల్, గూడూరు మండలం కొల్లాపూర్‌కు చెందిన అనిల్, మార్కండేయ కాలనీకి చెందిన సాయిగణేష్‌లు గుర్తించడం జరిగిందని వారు ఇతర ప్రాంతాల నుండి తక్కువ ధరకు తెచ్చి ఇక్కడ అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. వారి నుండి రూ.85వేలు విలువ చేసే ఒక కిలో 750గ్రాముల గంజాయిని స్వాదీనం చేసుకోవడంతో పాటు నాలుగు సెల్‌ఫోన్‌లు సీజ్‌చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.






# భూ భారతి, సాధాబైనామా దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-మహదేవపూర్ తహశీల్దార్ కార్యాలయంలో భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిశీలన**

మహదేవపూర్, నవంబర్ 12, ప్రభాతవార్త

భూ భారతి, సాధాబైనామా దరఖాస్తుల పరిశీలనలో వేగం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహదేవపూర్ తహసీల్దార్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం మహదేవపూర్ తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిశీలనను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించాలని సూచించారు. ప్రతి దరఖాస్తుపై స్పష్టమైన పరిశీలన నివేదిక ఉండాలనితిరస్కరణ జరిగితే, సవివరమైన కారణాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. పౌరులకు ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, భూ సంబంధిత ప్రజా సేవలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్ రామారావు, నాయబ్ తహశీల్దార్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## స్వామివారిని దర్శించుకున్న ట్రైనీ సివిల్ సర్వీసెస్ అధికారులు

మహదేవపూర్, నవంబర్ 12, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో ట్రైనీ సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం పర్యటించారు. ఈసందర్భంగా వారు కాళేశ్వరంలోని గోదావరి నదిలో స్నానాలు ఆచరించి కన్నెపల్లిలోని లక్ష్మి పంపు హౌస్‌ను సందర్శించారు. అనంతరం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు సిబ్బంది మంగళ వాయిద్యాలతో మర్యాదపూర్వక స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. శ్రీ శుభానందదేవి పార్వతి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. వారికి వేద పండితులు, అర్చకులు స్వామివారి శేష వస్త్రములతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

**-జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు**

**-విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేత**

మహదేవపూర్, నవంబర్ 12, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం సూరారంలోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మడక మధు సహకారంతో నాగుల దేవేందర్ రెడ్డి ఆర్థిక సాయంతో సుమారు 220 మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగాల్లో రాణించాలని విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత ఉన్నతమైన శిఖరాలని అహరోదించాలని వారు సూచించారు. విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేసిన నాగుల దేవేందర్ రెడ్డిని అభినందించి శాలువాతో సత్కరించారు. జిల్లా విద్యాధికారి మద్రమల్ల రాజేందర్, పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, ఎంఈఓ ప్రకాష్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గుప్త నిధులకు ప్రయత్నిస్తున్న వారిపై కేసు నమోదు

**-తవ్వకాలకు ఉపయోగించే సామాగ్రి, 10నిమ్మకాయలు స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్**

మహదేవపూర్, నవంబర్ 12, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం ఎల్కేశ్వరం గుట్టల గ్రామ శివారులో కొంతమంది అనుమానితులు కొన్ని పరికరాలతో గుప్త నిధుల కోసం తవ్వుటకై ప్రయత్నిస్తున్నారని మహదేవపూర్ పోలీసులకు గ్రామస్తుల ద్వారా సమాచారం అందగా వెంటనే మహదేవపూర్ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అక్కడ ఎల్కేశ్వరం, సూరారం గ్రామాలకు చెందిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ తెలిపారు. అలాగే వారి వద్ద నుండి రెండు గడ్డపారలు, ఒక గంప, తవ్వుటకు ఉపయోగించే పరికరాలు, 10 నిమ్మకాయలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కొంతమంది పరారీలో ఉన్నట్లు తెలిపారు. వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

# సామాజిక వ్యవస్థలో తరతరాల్ని స్ఫూర్తినిచ్చే వయోవృద్ధులు

**-వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య**

**-అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ప్రతుల ఆవిష్కరణ**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మైలారం మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం 2025 గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు మాట్లాడుతూ.. ఈ సంవత్సరం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని వయోవృద్ధులు ప్రపంచ కార్యాచరణను నడిపించే మార్గదర్శకులు మన ఆకాంక్షలు - మన శ్రేయస్సు, మన హక్కులు అనే థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వయోవృద్ధులు సామాజిక వ్యవస్థలో మార్గదర్శకులుగా నిలుస్తూ తరతరాల్ని స్ఫూర్తినిస్తారని ఆమె అన్నారు. అక్టోబర్ 12 నుండి 19వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వయోవృద్ధుల వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 12 నుండి 19వ తేదీ వరకు నిర్వహించనున్న రోజు వారి కార్యక్రమాలను ప్రకటించారు. మొదటిరోజు వారోత్సవాలు ప్రారంభోత్సవ వేడుకతో మొదలై 2వ రోజు వృద్ధాశ్రమాల్లో ఆటల పోటీలు, వినోద కార్యక్రమాలు, 3వ రోజు వయోవృద్ధులకు ఉచిత ఆరోగ్య శిబిరాలు, 4వ రోజు వాకథాన్, సీనియర్ సిటిజన్స్ హక్కులపై అవగాహన ర్యాలీ, 5వ రోజు జిల్లా స్థాయిలో వృద్ధుల చట్టాలపై, ఆరోగ్య చురుకైన వృద్ధాప్యంపై అవగహన కార్యక్రమం, 6వ రోజుగ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు, చివరి రోజైన 19వ తేదీన జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు నిర్వహణ ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ అధికారిణి మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రాంతానికి వైద్య కళాశాల మణిహారం

**-పేద, ధనిక తేడా లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలి..**

**-వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలలో వైద్య విద్యార్థులకు నిర్వహించిన వైట్ కోట్ సెర్మనీలో శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..తాను కూడా వైద్య విద్యనభ్యసించి 8 సంవత్సరాలు పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. వివిధ వ్యాధులతో బాధపడుతూ వైద్య సేవలకు మీ దగ్గరకు వచ్చే ప్రజలకు ప్రేమతో వైద్య సేవలు అందించాలని తెలిపారు. భవిష్యత్తులో మంచి వైద్యులు గా నిలబడాలంటే ఎన్నో ఆటుపోట్లను, సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని ధైర్యంగా ఎదుర్కొని మంచి వైద్యులుగా స్థిర పడాలని సూచించారు. ఈ ప్రాంతానికి వైద్య కళాశాల మణిహారమని మీరు చదువుకున్న కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు. సిన్సియర్ గా పని చేసి ప్రజలకు వ్యాధి తగ్గించి మంచి పేరున్న వైద్యులని పేరు సాధించాలని స్పష్టం చేశారు. భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వైద్య వృత్తిలో మంచి అనుభవాన్ని పొంది ప్రత్యేక వైద్యులుగా నిలవాలని తెలిపారు. భూపాలపల్లి లో చదివామన్న మంచి పేరు కళాశాలకు, ఈ ప్రాంతానికి తీసుకురావాలని సూచించారు. సింగరేణి, కేటీపీపీ సిఎస్ఆర్ నిధులు ఈ ప్రాంత విద్య, వైద్య రంగాలకు కేటాయించాలని తెలిపారు. ఖనిజ సంపద ఇక్కడి నుండే వస్తుంది కాబట్టి విద్యా, వైద్య రంగాలతో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించాలని తెలిపారు. 300 మంది విద్యార్థులు ఇక్కడ వైద్య విద్యను అభ్యసించడం పట్ల ఆయన అభినందించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రతి వైద్య విద్యార్థికి వైట్ కోర్టు రావడం అనేది ఒక మధురమైన అనుభూతి అన్నారు. బాగా చదివి మంచి వైద్యులుగా తయారై పేదలకు మెరుగైన నాణ్యమైన వైద్యసేవలు అందించాలని సూచించారు. వైద్య కళాశాలల్లో మంచి ఫ్యాకల్టీ ఉందని వైద్య విద్యార్థులు మంచిగా చదివి మానవత్వంతో ప్రజలకు మేలైన మెరుగైన వైద్య సేవలు అందించాలని. తెలిపారు ఈ ప్రాంతం చాలా వెనుకబడున ప్రాంతమని ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా వెంకటేశ్వరరావు, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, కేటీపీపీ సీఈ ప్రకాష్, వైద్య కళాశాల వివిధ విభాగాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై బాలికలు, మహిళలకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి

**-వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య**

**-కిషోర బాలికలకు మెనుస్ట్రూ అండ్ ఐజనిక్‌పై అవగాహన**

ప్రభాతవార్త – జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో




కిషోర్ బాలికలకు మెనుస్ట్రూ అండ్ ఐజనిక్ పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. బుధవారం మైలారం మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో గివ్ ఫర్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు ఉచిత సానిటరీ నాప్కిన్స్ పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యురాలు మాట్లాడుతూ.. రుతుస్రావ సమస్య వల్ల బాలికలు డ్రాప్ అవుట్స్ అవుతున్నారని తెలిపారు. ఆరోగ్యం విద్యా వికాసంపై వైద్యురాలిగా గతంలో సేవలు అందించినట్లు తెలిపారు. 2016 నుండి బాలికలకు సానిటరీ నాప్ కిన్స్ ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించానని అన్నారు. మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. ఆరోగ్యంపై బాలికలకు మహిళలకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రుతు స్రావ సమస్యను ఎలా ఎదుర్కోవాలో కిషోర బాలికలు రాబోవు తరాలకు తెలియజేయాలని సూచించారు. అవగాహన చాలా ముఖ్య తెలిపారు. మెనూస్ట్రల్ సమస్య ఉందని అనుకోవద్దని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నాప్ కిన్స్ అందచేసిన ఫర్ గివ్ సంస్థ సత్యను అభినందించారు. తన నిధుల నుండి 60 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అనేక సంక్షేమ పథకాలకు నిధులు తెస్తున్న భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావును ఈ సందర్భంగా అభినందించారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..విద్యాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 200 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు క్రీడాకారులుగా, విద్యావేత్తలుగా ఎదిగి ఈ ప్రాంతానికి, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ పాఠశాలకు అవసరమైన సిసి కెమెరా, క్రీడా మైదానం, ప్రహరి గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు ఋతుస్రావ సమస్యను ధైర్యంగా ఎదుర్కొనే విధంగా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, మహిళా సంక్షేమ అధికారిని మల్లేశ్వరి, పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టప్ప, గివ్ ఫర్ సొసైటీ సంస్థ అధ్యక్షులు సత్య, కో–ఆర్డినేటర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం ప్రదర్శన

కాటారం, నవంబర్ 12, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాటారం గ్రామం, మండలంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం క్షేత్ర దినోత్సవంను బుధవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వరంగల్ శాస్త్రవేత్తల బృందం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాటారం గ్రామం, మండలంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా వరి విత్తన క్షేత్రాలలో క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తల బృందం మండల వ్యవసాయ అధికారులతో కలిసి రైతు పోషిరెడ్డి క్షేత్రంలో క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులకు వరి రకం జూబిలి 962 గుణగణాల గురించి వివరించడం జరిగింది. అలాగే ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ..అధిక దిగుబడినిచ్చే వరి రకమును ముఖ్యంగా రైతుల నుండి తోటి రైతులకు నాణ్యమైన విత్తనాలుగా అందించాలని కోరారు. తోటి రైతులు కూడా ఈ రకం చాలా అనుకూలంగా ఉందని, చీడ పీడలు తట్టుకుని మంచి దిగుబడి ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ఈ రకం యొక్క గుణగణాలు చూసి హర్షం వ్యక్తం చేశారు. ఈ బృందంలో శాస్త్రవేత్తలు డా.హరి, డా. వెంకట రాజకుమార్, డా.ఓం ప్రకాష్, డా.ప్రశాంత్, కాటారం మండల వ్యవసాయ అధికారిణి పూర్ణిమ, ఏఈఓ రాజన్న, అభ్యుదయ రైతులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, నవంబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని కందిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని ఔసల్‌తండాలో మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. తండాకు చెందిన తొణగురి హనుమంతు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ స్వగృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుమారులు వీరన్న రవి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, ప్రచార కార్యదర్శి మాధారపు చరణ్, కందిగడ్డ తండా మాజీ సర్పంచ్ క్రిష్ణ, బాపునగర్ మాజీ సర్పంచులు రాంచంద్, మెగ్యా, బాపునగర్ గ్రామ అధ్యక్షుడు బాధవత్ రాజేందర్, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు గుగులోత్ రవీందర్, జైన్ సింగ్, వెంకన్న, బిచ్చ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ జూడో పురుషుల జట్టుఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 12 ప్రభాతవార్త :

ఈనెల 13, 14ల మధ్య, భోపాల్‌లోని సెజ్ యూనివర్సిటీలో జరుగు జూడో (పురుషుల) పోటిలకు కాకతీయ యూనివర్సిటీ టీంను ఎంపిక చేసినట్టు, విశ్వవిద్యాలయ క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో ఎం.సాయికిరణ్ నాయక్, ఎల్.లక్ష్మణ్, ఎం.ధీరజ్, పి.శివాజీ, ఎం.దర్శిత్‌నాయక్, బి.జయదీప్ పాల్గొంటారని ఆచార్య వై.వెంకయ్య తెలిపారు.



## డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 12 ప్రభాతవార్త :



ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంని కలిసి డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ రియంబర్స్మెంట్ బకాయిల సమస్య కారణంగా డిగ్రీ కళాశాల మేనేజ్మెంట్ బంద్, వరదల కారణంగా కళాశాలల మూసివేత, డిగ్రీ విద్యార్థుల సిలబస్ ఇంకా పూర్తికాలేదు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తే విద్యార్థుల ఉత్తీర్ణతశాతం తగ్గే అవకాశం కాబట్టి యూనివర్సిటీ అధికారులు పరీక్షలను వాయిదావేసి చదువుకునే సమయాన్ని ఇవ్వాలని కోరారు. బీక్షిత్‌రెడ్డి, ఆకాష్, నందు ప్రసాద్, కిషోర్ ప్రశాంత్, తరుణ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి యువకుల అరెస్ట్

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు సీసీస్ సీఐ ఎం. శ్రీనివాస్, సిబ్బంది, కోరుట్ల ఎస్సై ఎం చిరంజీవిల ఆధ్వర్యంలో, ఇద్దరు ప్రభుత్వ పంచుల సమక్షంలో, రైల్వే స్టేషన్లో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు షేక్ అమన్ ఫైజు రజా, ఎండీ. ముఖీం ముక్తదార్ లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి సుమారు 210 గ్రాముల గంజాయి ని , రెండు సెల్ ఫోన్ లను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేయగా, మరొక వ్యక్తి పరారీ లో ఉన్నాడు. కోరుట్ల సీఐ బి. సురేష్ బాబు మాట్లాడుతూ గంజాయిని ఎవరు తాగిన, అమ్మినా, రవాణా చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేయబడుతాయన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ శోభ-రవీందర్ రెడ్డి

మహదేవపూర్, నవంబర్ 12, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం బీరసాగర్ గ్రామానికి చెందిన రమేష్ ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించాడు. వారి కుటుంబాన్ని ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాలతో కన్నెపల్లి మాజీ సర్పంచ్ ముల్కల్ల శోభ- రవీందర్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు దశదిన కార్యక్రమానికి గాను 25 కేజీల రైస్ బ్యాగు, నిత్యవసర సరుకులు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెన్నపురెడ్డి సంజీవరెడ్డి, ముల్కల్ల బాపురెడ్డి, మల్లారపు లక్ష ్మయ్య, యూత్ నాయకులు ముల్కల్ల మనోజ్ రెడ్డి, గుండం శంకర్, జేక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగపరుచుకోవాలి

**-ఎస్సై గోవర్ధన్**

నల్లబెల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త



ఈనెల 15 శనివారం నర్సంపేట కోర్టులో జరిగే లోక్ అదాలత్ కార్య క్రమా న్ని సద్వినియోగపరుచుకోవాలని నల్లబెల్లి ఎస్ఐ వి గోవర్ధన్ మండల ప్రజలను కోరారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న కేసులతో పాటు క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు సివిల్ వివాదాలు ఆస్తి తగాదాలు కుటుంబపరమైన సమస్యలు వైవాహిక జీవితానికి సంబంధించిన సమస్యల కేసులను లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా రాజీ పడదగిన కేసులను సులభంగా పరిష్కరించుకోబడతాయని ఆయన సూచించారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకొని రాజీమార్గమే రాజ మార్గంగా కోర్టు సూచించిన విధంగా మండల ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

# మిరపలో చీడపీడల నివారణకి సూచనలు





## మిరప పంటను ఉద్యానవన శాఖ అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన.

**వెంకటాపురం ప్రభాత వార్త,**గోదావరి పరివాహక ప్రాంతాలలో అనువైన నల్ల నేలలు ఉండటంతో వెంకటా పురం మండల ప్రాంతంలో మిర్చి అధికంగా సాగుతుంది. ఇక్కడ పండే మిర్చి పంటకు దేశీయంగా మంచి గిరాకీ ఉంటుంది. ఈ క్రమంలో రైతులు ఇక్కడ ఎక్కువగా మిర్చి పంట సాగుకు మొగ్గు చూపుతారు.గత కొన్ని రోజులుగా వాతావరణంలో వస్తున్న విపరీత మార్పుల వల్ల మిర్చి పంట తెగుళ్ల బారిన పడుతుంది. ఈ క్రమంలో ఉద్యాన శాఖ అధికారులు మిర్చి పంటలు మేలైన యాజమాన్య పద్ధతుల కొరకు, సస్యరక్షణ చర్యలు చేపట్టడానికి రైతులకు తగు సూచనలు తెలియజేశారు.

### ఆకుమచ్చ తెగులు.

తేమతో కూడిన వాతావరణం, అధిక వర్షాలు పడుతున్నప్పుడు ఈ తెగులు ఉధృతి అధికంగా ఉంటుంది. ఈ తెగులు సోకితే ఆకులపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడి కొన్ని రోజులకు ఆకులు పండుబారి రాలిపోతాయి. నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రా. + 1 గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ లేదా 2 గ్రా. పోషామైసిన్ 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.

### తామర పురుగులు.

రెక్కల పురుగులు ఆకుల అడుగుభాగాన చేరి రసాన్ని పీల్చడం వలన ఆకుల అంచులు పైకి ముడుచుకుంటాయి. ఆకులు, పిందెలు రాగి రంగులోకి మారి పూత, పిందె నిలిచిపోతుంది. దీని నివారణకు ఎకరానికి 300 గ్రాములు ఎసిఫేట్ లేదా 400 మిల్లీ లీటర్లు ఫిప్రోనిల్ లేదా స్పైనోశాడ్ 75 మిల్లీ లీటర్లు ఆకులు అడుగుభాగం తడిచేలా పిచికారీ చేయాలి.

### కింది ముడుత (తెల్లనల్లి)

తెల్లనల్లి పురుగులు ఆకుల రసాన్ని పీల్చడం వల్ల ఆకులు కిందికి ముడుచుకొని తిరగబడిన పడవ ఆకారంలో కనబడుతాయి. ఆకుల కాడలు సాగి ముదురు ఆకుపచ్చగా మారుతాయి. మొక్కల పెరుగుదల ఆగిపోయి లేత ఆకులు ముద్దకడుతాయి. దీని నివారణకు ఎకరానికి డైకోఫాల్ ఒక లీటరు లేదా నీళ్లతో కరిగే గంధకం 600 గ్రాములు పిచికారీ చేయాలి. సింథటిక్ పైరిత్రాయిడ్ మందులు వాడకూడదు. నత్రజని ఎరువులను తగ్గించాలి. పైముడుత, కింది ముడుత ఉధృతి ఒకేసారి గమనిస్తే ఉధృతిని బట్టి ఎరానికి జోలోన్ 400మి.లీ. లేదా పెగాసెస్ 300 గ్రాములు లేదా క్లోరిఫెనాఫైర్ 400 మి.లీ. పిచికారీ చేసుకోవాలి.

### పేను బంక..

పేనుబంక లేత కొమ్మలు ఆకుల అడుగు భాగాన చేరి రసాన్ని పీల్చడం వల్ల పెరుగుదల తగ్గిపోతుంది. తీయ్యటి పదార్థాన్ని విసర్జించటం వలన చీమల్ని ఆకర్షిస్తుంది. ఆకులు, కాయలు నల్లటి మసిపూసినట్లుగా మారిపోతాయి. నివారణకు ఎకరానికి మిథైల్‌డెమటాన్ 400 మిల్లీ లీటర్లు లేదా ఎసిఫేట్ 300 గ్రాములు చేయాలి. పిల్ల పురుగులు, మొగ్గలు, పూత, పిందెలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది.. సరైన సమయంలో దీన్ని కనిపెట్టి నివారణ చర్యలు చేపట్టాలి.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నవీన్ , ఉద్యాన అధికారి లావణ్య , రైతులు ధనరాజ్ , వినోద్ పాల్గొన్నారు.

# ప్రసవాల నిర్వహణలో నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి రాష్ట్రంలోని ముందంజ

**రాష్ట్రంలో ఉస్మానియా గాంధీ తర్వాత ఎక్కువ ప్రసవాలు నిర్వహించే అతిపెద్ద ఆస్పత్రి గా నల్గొండ జి జి హెచ్**

**ప్రతి నెల 700 నుండి 800 వరకు ప్రసవాలు చేయడం జరుగుతుంది**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 12.** బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 30 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల జారీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉస్మానియా, గాంధీ తర్వాత ఎక్కువగా ప్రసవాలు నిర్వహించే అతిపెద్ద ఆస్పత్రిగా నల్గొండ జిజిహెచ్ పేరుపొందిందని, ప్రతినెల 700 నుండి 800 వరకు ప్రసవాలు చేయడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. గతంలో ఉన్న సదరం శిబిరం కేంద్రంలో ఎలాంటి సౌకర్యాలు ఉండేవి కాదని, సౌకర్యాల లేమితో వైకల్యం కలిగిన వారు అనేక ఇబ్బందులను ఎదుర్కోవడాన్ని దృష్టిలో ఉంచుకొని 30 లక్షల రూపాయల వ్యయంతో నూతన భవనాన్ని నిర్మించి వికలాంగులకు కొత్త భవనంలో తాగునీరు, టాయిలెట్స్, ర్యాంపు,ఇతర అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం. జరిగింది వైకల్యం కలిగిన వారు ఇక ప్రతివారం ఎలాంటి ఇబ్బంది లేకుండా సర్టిఫికెట్లు పొందవచ్చని అన్నారు. ఇప్పటివరకు దృవపత్రాలు రాని వారికి ధ్రువపత్రాలు జారీ చేయడం జరుగుతుందని, సదరం ధ్రువ పత్రాల ఆధారంగా పెన్షన్ రాని వారికి పెన్షన్ ఇవ్వడం జరుగు తుంది. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలు ఏ ఇతర ఆస్పత్రిలో లేవని



,ఆసుపత్రిలో అన్ని అధునాతన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇటీవలే బేబీ వార్డ్స్, లాప్రోస్కోపిక్ మిషన్ వంటివి ఏర్పాటు చేయడం జరిగిందని, రెండు, మూడు లక్షల రూపాయల విలువ చేసే ఆపరేషన్లు సైతం ఉచితంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో చేస్తున్నామని, ఇవి సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఇంకా ఆసుపత్రికి అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని,అవసరమైతే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సహకారం అందిస్తామని చెప్పారు. ప్రసవాల కోసం ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి రావాలని, ఇందుకు ఆశ, అంగన్వాడీ, ఆస్పత్రికి సిబ్బంది, అంబులెన్స్ వాహనాల డ్రైవర్లు, డాక్టర్లు కృషి చేయాలని మంత్రి అన్నారు. వైద్య సేవలలో నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని రాష్ట్రం లోనే నంబర్ వన్ గా నిలపాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి,జిల్లా ఆస్పత్రి సూపరింటిండెంట్ అరుణ కుమారి, ఆర్ఎంవో ,ఇతర అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారుల పైన దాడి

**ఏడుగురు అధికారులకు గాయాలు**

**చందంపేట మండలం గువ్వలగుటలో సంఘటన**

**చందంపేట ప్రభాతవార్త నవంబర్ 12** అటవీ శాఖ అధికారుల పైన రైతులు దాడికి పాల్పడ్డారు ఈ సంఘటన చందంపేట మండలంలోని గువ్వలగుట్టలో బుధవారం చోటుచేసుకుంది సాధారణ తనకి భాగంగా బీట్ ఆఫీసర్ ఎస్బిఓ సంగీత ఎస్సార్వో సుమన్ మండలం లో పర్యటి స్తుండగా గువ్వలగుట్ట వద్ద అటవీ భూములను దున్నుతున్న రైతులకు వద్దకు వెళ్లి అటవీ భూములను దున్నవద్దని చెప్పారు కాగా ఇవి తమ భూములేనని గత 50 సంవత్సరాల నుండి మేమే దున్నుకొని దీని మీద ఆధారపడి బతుకుతున్నామని రైతులు తెలుపగా పట్టాలు చూపించా ల్సిందిగా అడవి అధికారులు అడిగారు దీనితో రైతులు అడవి అధి కారులకు రైతులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది దీంతో అటవీ అధికారులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై లోకేష్ తెలిపారు



# ములుగు వార్త

## ఐటిడిఏ భవనంను తరలించొద్దని కోరుతూ ఐటీడీఏ ముట్టడి.

**చందా మహేష్ తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ఏటూరునాగారం ఐటిడిఏ



భవనం తరలించే ప్రయత్నాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని కోరుతూ నవంబర్ 24 వ తేదీ సోమవారం రోజున ఐటిడిఏ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ ముట్టడికి ఆదివాసిలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయంతం చేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు చందా మహేష్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం అయిన ఆకులవారి ఘనపురంలో ఆదివాసీల ఉనికి కనుమరుగు చేసే ప్రయత్నం జరుగుతోందని,అందులో భాగంగానే ఐటిడిఏ భవనం కొమురం భీం మినీ స్టేడియంలో నిర్మించాలని చూస్తున్నారని,ఏజెన్సీ లో ఉన్న ఏకైక క్రీడా ప్రాంగణంను భవన నిర్మాణంకు ఉపయోగిస్తే ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలకు క్రీడలు దూరం చేయడమే అన్నారు.ప్రభుత్వం వెంటనే ఈ ఆలోచన విరమించుకోవాలని,ప్రస్తుతం ఐటిడిఎ ఉన్న స్థలంతో పాటు ప్రక్కనే ఉన్న స్థలాన్ని ఉపయోగించుకొని నూతన ఐటిడిఏ భవన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్య క్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాపుల సమ్మయ్య, పలక నరసింహులు, తల్లడి.రాజు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా నిలిచిన కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త .**

కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నెస్లే కంపెనీ వారి సహకారంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క చేతుల మీదుగా తాడవాయి మండలంలోని జలగలంచ, కామారం ,కొండపర్తి, చెన్నాపూర్ మొదలగు గ్రామాల వరద బాధిత ప్రజలకు నిత్యవసర సరుకులు, రగ్గులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క,అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి,తాడ్వాయి మండలం తహశీల్దార్, స్థానిక కాంగ్రెస్ నాయకులు,కాఫెడ్ సంస్థ డైరెక్టర్ లూర్దురాజు, వారి యొక్క బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నీరు కారుస్తున్న కేంద్ర ప్రభుత్వం

ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 12 :

ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నీరు కారుస్తుందనివ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొల్లపల్లి నాగయ్య అన్నారు మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎండి దావూద్ అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొల్లపల్లి నాగయ్య హాజరై మాట్లాడుతూ ఆకలి మరణాలు. వలసలు అరికట్టడం కోసం ఆనాటి యూపీఏ మొదటి ప్రభుత్వాన్ని వామపక్షాలు వ్యవసాయ కార్మిక సంఘం లాంటి సంఘాలు అనేక సంవత్సరాలు వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని పోరాటాలు నిర్వహిస్తున్న క్రమంలో కేంద్రంలో ప్రభుత్వం పరిపాలించడానికి వామపక్షాల అవసరం ఏర్పడి కేంద్రంలో ప్రధానమంత్రి లాంటి పదవులతోపాటు అనేక ముఖ్యమైన మంత్రి పదవులు ఇస్తానంటే వాటిని అన్నింటిని త్యాగం చేసి పేదల ఆకలి కేకలు వినపడని ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించేలా ఉపాధి హామీ చట్టం. అటవీ హక్కుల చట్టం. సమాచార హక్కు చట్టం ఇలాంటి అనేక పేదలకు ఉపయోగపడే అనేక చట్టాలు ప్రభుత్వంతో పోరాడి సాధిస్తే,నేడు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నీరుగాచడం కోసం బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు తగ్గించి పేదల పట్ల వాళ్ల నిజ స్వరూపం ఏందో బయటా ఎట్టుకున్నారని నాగయ్య కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీలు నిధులను పెంచి ఉపాధి కూలీలకు పెండింగ్లో ఉన్న డబ్బులు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో నిధులు పెంచే వరకు పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లించే వరకు వ్యవసాయ కార్మిక సంఘం



ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. తగ్గించిన బడ్జెట్ విషయంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తుందని నేడు రైతులు వ్యవ సాయంలో అనేకంగా నష్టపోయి కూలీలుగా మారుతున్న క్రమంలో బడ్జెట్ పెంచాల్సింది పోయి తగ్గిస్తున్నారంటే ఇంతకన్నా దుర్మార్గమైన చర్య ఏమైనా ఉంటుందా అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై దుమ్మెత్తి పోశారు. గతంలో వ్యవసాయ రంగంలో కూలీలకు సంవత్సరానికి ఆరు మాసాలైన వ్యవసాయ పనులు దొరికేవని ,కానీ ఇప్పుడువ్యవసాయ రంగంలో టెక్నాలజీ పెరిగి యంత్రాల యుగంగా మారి కూలీలకు సంవత్స రంలో రెండు మూడు నెలలైనా పని దొరకని పరిస్థితి నెలకొందన్నారు. ఈ సమావేశంలో పోదిల్లా చిట్టిబాబు. చిటమట రమేష్.బచ్చలి కృష్ణబాబు. పాయం కుమారి. కారం నాగేశ్వరరావు. అంతటి సంజీవ. కర్నే సమ్మక్క. నాయిని కృష్ణ. రాజు తదితరులు పాల్గొన్నారు

## సిఐటియు నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.

**సిఐటియును అన్ని రంగాలలో కి తీసుకెళ్లాలి**

**కార్పొరేట్ల సేవలో తరిస్తున్న బిజెపి సర్కార్.**

**కార్మికుల హక్కుల రక్షణ కోసం సమరశీల ఉద్యమాలు చేయాలి.**

**సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు.**

**గోవిందరావు పేట: ప్రభాతవార్త :** బిజెపి సర్కార్ ప్రజా సంపదలను, ప్రభుత్వ రంగ సంస్థలలో బడా పెట్టుబడుదారులకు గుత్తా పెట్టుబడి దారులకు అమ్మి వేస్తుందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు అన్నారు. సిఐటియు ములుగు జిల్లా మూడవ మహాసభలు ముగింపు ఉపన్యాసం చేస్తూ మాట్లాడిన,మధు సిఐటియును అన్ని రంగాలలో విస్తరింప చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి సర్కార్ కార్మికులకు వ్యతిరేకంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా లేబర్ కోడ్ లను తీసుకువచ్చి అందులో భాగంగానే పని గంటల్లో పెంచుతున్నారని నూతన లేబర్ పాలసీ 2025 పేరుతో కార్మికులను కట్టు బానిసలుగా మార్చే ప్రయత్నం జరుగుతుందని దీనికి




వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్య పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.సిఐటియు నూతన జిల్లా కమిటీ ఎన్ని9 మంది తో ఆఫీస్ బేరర్స్, 25 మంది తో జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక,జిల్లా అధ్యక్షులు..కొప్పుల రఘుపతి,జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్. జిల్లా కోశాధికారి కే సమ్మక్క,జిల్లాఉపాధ్యక్షులు ఆర్ నీలాదేవి, సోమ మల్లారెడ్డి, కట్ల నరసింహ చారి,జిల్లా సహాయ కార్యదర్శిలు, సద్దాం హుస్సేన్, అలువాల ఐలయ్య, మడే రవి,జిల్లా కమిటీ సభ్యులు కావిరి సుధాకర్, కే సరోజన, జయాకర్, సి హెచ్ శ్రీనివాస్, బి సరిత, ఆర్కా పాప, కొండయ్య, జమున, స్వరూప, శివకుమార్, యనమల ప్రవీణ్, సాయి బాబు, జయలక్ష్మి ్మ, అశోక్ ఎన్నికయ్యారు.

## తిప్పర్తి లోజనగణన సర్వేను పరిశీలిస్తున్న సెన్సేషన్ స్టేట్ డైరెక్టర్ భారతి హులికరి

**తిప్పర్తి నవంబర్ 12 ప్రభాతవార్త**



2027 ముందస్తు జనగణన కార్యక్రమంలో భాగంగా తిప్పర్తి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వేను తెలంగాణ సెన్సేషన్ స్టేట్ డైరెక్టర్ భారతి హోలీకేరి బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలోని బీసీ కాలనీ లో ఇండ్లను జియో ట్యాగింగ్ చేస్తున్న సర్వే ఆమె పరిశీలించారు మొదటగా గ్రామంలో ప్రతి ఇల్లు ట్యాగ్ పూర్తి అయిన అనంతరం ఆ ఇంటిలో కుటుంబ సభ్యుల పూర్తి !!వివరాలు తీసుకోనున్నట్లు తెలిపారు ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆర్.రామకృష్ణ. ఎస్సై శంకర్. ఆర్ ఐ ద్రోణార్జున. ఎన మినేటర్లు. సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయ భూముల సర్వే

**చిట్యాల రూరల్, నవంబర్ 12, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయ భూములు అక్రమణకు గురవుతున్నాయని ఆ గ్రామానికి చెందిన చేకూరి గణేష్ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు గత ఏడాది నుంచి జిల్లా అధికారులకు వరుస ఫిర్యాదులు చేస్తున్నారు. దీంతో స్పందించిన అధికారులు బుధవారం గ్రామంలోని సర్వే నంబర్ 201లో ఉన్న సుమారు 102 ఎకరాల ఆలయ భూములను సర్వే చేయించారు. ప్లాన్స్ అండ్ సర్వే నల్గొండ డిప్యూటీ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలోని ల్యాండ్ సర్వేయర్ల బృందం ఆలయ భూముల పూర్తి స్థాయి సర్వే నిర్వహించారు. సర్వే ఆధారంగా త్వరలోనే ఆలయ భూములకు సంబంధించిన ఆక్రమణలను గుర్తించడంతోపాటు, భూముల హద్దురాళ్ల నాటే ప్రక్రియ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రజనీకాంత్, దేవాదాయ ధర్మాదాయ శాఖ డివిజన్ అధికారి సుమతి, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, గ్రామస్తులు చేకూరి గణేష్, పొట్లపల్లి చిన్నస్వామి, పొట్లపల్లి సుభాష్, పొట్లపల్లి నరసింహా, యాదయ్య, మాచర్ల యాదగిరి, పున్న విష్ణు, ఏర్పుల రాకేష్, ఏర్పుల దామోదర్, పొట్లపల్లి మురళి, మూర అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.




## చలి తీవ్రత నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్**



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** రానున్న రోజులలో చలి తీవ్రత అధికంగా ఉండే అవకాశాలున్నందున వెంకటాపూర్ మండల ప్రజలు ఆరోగ్య పరంగా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వృద్ధులు చిన్నపిల్లలు జాగ్రత్తగా ఉంటూ చలిని తట్టుకునే విధంగా దుస్తులు ధరించాలని, అదేవిధంగా ఆస్తమా ఇతర శ్వాసకోశ వ్యాధుల చే బాధపడుతున్నవారు వీలైనంతవరకు చలికి గురికాకుండా చూసుకోవాలని , చలిలో తిరగకుండా చూసుకుంటూ గోరువెచ్చని నీళ్లను త్రాగాలని దగ్గు, దమ్ము సరిది ఉన్నట్లయితే వైద్య అధికారిని సంప్రదించి తగు చికిత్స పొందవలసిందిగా కోరారు. పిల్లలలో ముఖ్యంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో గురక మరియు ఎగశాస గుర్తించినట్లయితే తల్లిదండ్రులు నిరక్ష ్యం చేయకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని వచ్చి తగు చికిత్స తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది చలికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించవలసిందిగా ఆదేశించడం జరిగింది.

## కడుపునొప్పి భరించలేక గడ్డి మందు త్రాగి వ్యక్తి మృతి.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**

మహమ్మద్ గౌస్ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి బొచ్చు దేవేందర్ (52) మద్యానికి బానిసై కడుపు నొప్పితో బాధపడుతున్నాడు.10 నవంబర్2025 రోజున 11 గంటలకు కడుపు నొప్పి తీవ్రంగా వచ్చి బాధ ఇంట్లో ఉన్న గడ్డి మందు త్రాగినాడు, అతని భార్య బొచ్చు సునీత గ్రామపంచాయతీలో పనిచేసి వచ్చేసరికి ఇంటిముందు ఏడుస్తూ ఉండగా ఏమైందని కడుపునొప్పి భరించలేక ఇంట్లో ఉన్న గడ్డి మందు త్రాగిన అని చెప్పగా వెంటనే యంజియం తీసుకువెళ్లి చికిత్స చేస్తుండగా మంగళవారం రోజున రాత్రి 11:55 నిముషాలకు మరణించినట్లు డాక్టర్ ధ్రువీకరణ చేసినారు.మృతుని యొక్క భార్య బుచ్చు సునీత తన భర్త కడుపునొప్పి భరించలేక గడ్డి మందు త్రాగి మరణించినాడని ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించి శవాన్ని మృతుని యొక్క బంధువులకు అప్ప గించడం జరిగిందని ములుగు ఎస్హెచ్ఓ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## మాజీ వైస్ ఎంపీపీ నగేష్ ను పరామర్శించిన దైద రవీందర్

**కట్టంగూర్, నవంబర్ 12, ప్రభాతవార్త,**



మండలంలోని రామచంద్రపల్లె గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు మహేశ్వరం నగేష్ అనారోగ్యానికి కురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా టీంతో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ బుధవారం ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా నగేష్ ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, రామచంద్రపల్లె కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నాయకులు రాజు, చౌగోని శేఖర్, కుక్కడపు గణేష్, బోయపల్లి శివాజీ, వెంకటేశ్ పాల్గొన్నారు.

## హెచ్ ఆర్ జె ఆర్ ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 12

ప్రజా సేవలో నిరంతరం ముందుండే హనుమండ్ల రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ (బీఆర్ఆర్) మరోసారి మానవతా ధర్మానికి నిదర్శనంగా నిలిచింది. ప్రజల ఆరోగ్య రక్షణ లక్ష్యంగా ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో అతిపెద్ద ఉచిత కంటి వైద్య శిబిరం పాలకుర్తి మండల కేంద్రంలోని బాషరత్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించబడింది..ఈ కార్యక్రమం శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, మరియు హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది.మండల పరిధిలోని పలు గ్రామాల నుండి వృద్ధులు, మహిళలు, యువకులు సహా వేలాది మంది ప్రజలు తరలివచ్చి తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు..ఈ వైద్య శిబిరం ద్వారా ప్రతి ఒక్కరికీ ఉచిత కంటి పరీక్ష, అవసరమైన మందులు, కంటి గ్లాసులు మరియు మరింత




చికిత్స అవసరమున్న వారికి ఉచిత శస్త్రచికిత్సకు రిఫరల్ అవకాశాలు కల్పించడం జరిగింది.వృద్ధులు, రైతులు, కూలీలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఇది గొప్ప అవకాశంగా మారింది. శిబిరానికి ప్రజలు విశేషంగా హాజరై ట్రస్ట్ నిర్వాహకుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు.




## ఆపదలో ఉన్న మిత్రునికి సహాయం అందించిన మిత్ర బృందం

రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 12



బాల్య మిత్రునికి ఆర్థిక సహాయం, అందించిన ,9798 ఎస్ ఎస్ సి బ్యాచ్, బండారి రాజు భార్య బండారి, రమ మృతి చెందిన విషయం తెలిసి పేదరికం, లో ఉన్న రాజు కు, ఇద్దరు కుమార్తెలు, దివ్యాంగుడైన రాజుకు వారి బాల్య మిత్రులు, మేమున్నాము అంటు ఆర్థిక సహాయం గా 50.000 రూపాయలు సహాయం చేయడం జరిగింది. కుటుంబానికి మీ అండగా ఉన్నామంటూ వారికి భరోసా ధైర్యాన్ని కల్పించి భగవంతుని ప్రార్థిస్తూ దైవ సన్నిహితులు అయినా మిత్రబృందం, రవి, రఫీ, అఫ్రోజ్, పి, కర్నాకర్ రెడ్డి, ఫెరోజ్, జే, యాకన్నా, శ్రీనివాస్, యాకయ్య. మిత్రుల గొప్ప మనసుకు రుణపడి ఉంటా బండారి రాజు.

## ఆర్టీసీ ఎండి తో సమావేశమైన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

నవంబర్ 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:బుధవారం హైదరాబాదులో టీజీఎస్ ఆర్టిసి బస్సు భవన్లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య మరియు కమిషన్ సభ్యులు ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి తో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో టీజీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ మరియు హెడ్ ఆఫీస్ సిబ్బంది తోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ నాయకులు మరియు ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఆర్టీసీలోని పలు సమస్యలు కమిషన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అనంతరం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆర్టిసి ఎండి వై. నాగిరెడ్డి , ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తో జరిగిన సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కార్మికుల సమస్యలపై చర్చించడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ కమిషన్ మేనేజ్మెంట్తో జరిగిన చర్చల్లో కొన్ని సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని , మరి కొన్ని సమస్యల పరిష్కారానికి కొంత సమయం కావాలని ఆర్టీసీ ఎండి వై. నాగిరెడ్డి కోరారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ నాయకులు బట్టు రాజయ్య నాయక్( ఎస్సీ ఎస్టీ



వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్), వల్లూరి బాబు (ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్) గద్దం తిరుపతి (కరీంనగర్ జోనల్ కన్వీనర్), బట్టు స్వామి (రాష్ట్ర నాయకులు) కృష్ణ (ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు), తో పాటు ఎస్సీ, ఎస్టీ నాయకులు ఆర్కే స్వామి, బి. బి. సింగ్, నరేందర్, లక్ష్మి , కె. గంగయ్య, జంగయ్య, దాసరి లక్ష్మయ్య, వెంకట్, తాళ్ల కొమురయ్య, రవికిరణ్ , నరసింహా రావు, రామకృష్ణ, సుగుణాకర్, పండరి, నిరంజన్, ఆనంద్ , శంకర్ , మధు , రాజారావు ప్రసాద్ తదితరులు మరియు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తహసిల్దార్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు


హసన్ పర్తి, నవంబర్ 12, ప్రభాతవార్త



.బదిలీపై హసన్ పర్తి తహసిల్దార్ గా విధుల్లో చేరిన పి కిరణ్ కుమార్ ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొక్కేను పూల పూల బోకేను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. తాసిల్దార్ ను కలిసిన వారిలో 66వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు కిరణ్, పెద్దమ్మ నరసింహా రాములు, వీసం సురేందర్ రెడ్డి, పుల్ల రవీందర్ ,జన్ను రవీందర్, అరెల్లి వెంకటస్వామి, కోడెల మురళి, పెద్దమ్మ సురేష్, గరిగె రాజు తదితరులు ఉన్నారు.

## హనుమకొండ జేఎన్ఎస్ లో కొనసాగుతున్న ఆర్మీ రిక్రూట్ మెంట్

నవంబర్ 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో డిడిజి ( స్టేట్స్), జోనల్ రిక్రూటింగ్ ఆఫీస్ చెన్నై,డైరెక్టర్ రిక్రూటింగ్ ఏఆర్ఓ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీలో భాగంగా ఆర్మీ పరీక్షలో ఇంతకుముందే ఉత్తీర్ణత సాధించిన మూడు జిల్లాలకు చెందిన అభ్యర్థులకు ఆర్మీ అధికారులు ఆర్మీలో ఎంపికకు వివిధ పరీక్షలను బుధవారం నిర్వహించారు.కుమురంభీమ్ ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన అభ్యర్థులు 794 ఆర్మీ నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులు కాగా జేఎన్ఎస్ లో నిర్వహించిన ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ఎంపిక పరీక్షకు 623 హాజరయ్యారు. మూడు జిల్లాలకు చెందిన 623 మంది అభ్యర్థులకు ఆర్మీ అధికారులు రన్నింగ్, ఫిజికల్ ఫిట్ నెస్ పరీక్షలను నిర్వహించి అభ్యర్థుల ఎత్తు, బరువు, ఛాతీ ప్రమాణాలను కొలిచారు. ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీలో పాల్గొంటున్న అభ్యర్థులు నిర్ణీత సమయంలో పరుగును పూర్తి చేసేందుకు ఉత్సాహంగా పరిగెత్తుతున్నారు. రన్నింగ్, ఫిజికల్ ఫిట్నెస్, పరీక్షల్లో పాల్గొన్న అభ్యర్థులకు మెడికల్ ఎగ్జామ్ నిర్వహించారు.

## నేడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గూడూరు, నవంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ ఈనెల 13న ప్రారంభించనున్నారు. వానాకాలం సీజన్‌లో మండలంలో రైతులు పండించిన ధాన్యంను ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు ఈ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నారు. ఎమ్మెల్యే తన మండల పర్యటనలో భాగంగా మధ్యాహ్నం మండలంలోని మచ్చర్లలో జీసిసి భవనం, సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించి ఆ తర్వాత జీసిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని, అనంతరం బొద్దుగొండ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో కూడా కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నట్లు తహసిల్దార్ తెలిపారు.

## శాంతి భద్రతలను కాపాడడంలో మోడీ ప్రభుత్వం వైఫల్యం




నవంబర్ 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

దేశంలో శాంతి భద్రతలను పరిరక్షించి ఉగ్రవాదాన్ని అరికట్టడంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎం సి పి ఐ (యు) వరంగల్ నగర కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ముక్కెర రామస్వామి అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో బీహార్లో 65 లక్షల ఓటర్లను తొలగించి అదే తీరులో అన్ని రాష్ట్రాల్లో బిజెపి అనుకూల ఓటర్లను మాత్రమే జాబితాలోంచి వ్యతిరేక ఓటర్లను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నదని రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే విధంగా నియంతృత్వ పద్ధతుల్లో వ్యవహరిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు దేశ రాజధాని అయిన ఢిల్లీ నడిబొడ్డున ఎర్రకోట వద్ద, పెహల్గాం లలో ఉగ్రవాదులు బాంబులు పేల్చి ప్రజల ప్రాణాలు బలిగొంటున్న ప్రభుత్వానికి కనీస స్పృహ లేదని ఉగ్రవాదాన్ని అరికట్టి శాంతి భద్రతలను కాపాడడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలని ఆ దిశలో పార్టీ కార్యకర్తలు ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. నగర కార్యదర్శి మాలోత్ సాగర్ మాట్లాడుతూ రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్ మహానగరాన్ని తీర్చిదిద్దామని గొప్పలు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం కనీసం వర్షాల ముంపు నుంచి కూడా రక్షించలేకపోతున్నదని నగరంలో పేదలు కనీస వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా తక్షణమే వరంగల్ నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, ఏరియా కార్యదర్శులు గణిపాక ఓదేలు, పరిమళ గోవర్ధన్, రాజు, మహమ్మద్. మెహబూబ్ పాషా, ఎజ్జిని మల్లికార్జున్, మలోతు ప్రత్యూష, అప్పనపురి నర్సయ్య, రాయినేని ఐలయ్య, రాజేందర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక కల్పించాలి

ధర్మసాగర్ నవంబర్ 12( ప్రభాతవార్త):

ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ మండల సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల విద్యాధికారి రాంధన్‌గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి సభ్యుడు మండల కార్యదర్శి సిపతి వినయ్ మాట్లాడుతూ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల కొరతతోపాటు ఖాళీగా ఉన్న సబ్జెక్టులకుగానూ ఉపాధ్యాయులను ఇప్పటివరకు నియమించకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాల శుభ్రత కోసం శాశ్వత అటెండర్ స్కావెంజర్ పోస్టులు భర్తీ చేయాలని ప్రహరీ గోడలు మరుగుదొడ్లు గ్రంథాలయాలు నీటి సౌకర్యం లేని పాఠశాలల్లో తక్షణం మౌలిక వసతులు ఏర్పాటుచేయాలని కోరారు.మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చారని ప్రభుత్వ జీవో నెంబర్ 42 ప్రకారం ఫీజుల నియంత్రణ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్వాలిఫైడ్ టీచర్లు లేని పాఠశాలలు ఫిట్‌నెస్ లేకుండా నడుస్తున్న ప్రైవేట్ స్కూల్ బస్సులను గుర్తించి చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రమేష్ రితీష్ విజయ్ సురేష్ రాజు విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# జంక్షన్ల అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి

## నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

**వరంగల్ సిటీ నవంబర్ 12 ప్రభాతవార్త**



జంక్షన్ల అభివృద్ధి పనులను వెంటనే మొదలుపెట్టాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో నూతనంగా ఉర్సు గుట్ట, హన్మకొండ చౌరస్తా, సెంట్రల్ లైబ్రరీ ప్రాంతాల్లో జంక్షన్ లు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో బుధవారం మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతం గా ఏర్పాటు చేయుటకు అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర పరిధిలో జంక్షన్ ల ఏర్పాటుకు అనుమతులు మంజూరు అయిన నేపథ్య లో క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన కోసం సందర్శించడం జరిగిందని తెలిపారు. అట్టి పనులను వెంటనే చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను మేయర్ ఈ సందర్భం గా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ సత్యనారాయణ ఎం.హెచ్.ఓ డా.రాజేష్, ఈఈ సంతోష్ బాబు డిఈ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

## ప్రమాదాన్ని పసిగట్టి న ఎస్ఐ

**భీమదేవరపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త:**




కొత్తపల్లి గ్రామ శివారు విద్యుత్ తీగ ప్రమాదాన్ని ముల్కనూర్ ఎస్సై రాజు పసిగట్టారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కొత్తపెల్లి గ్రామ శివారు నుండి సిద్దిపేట్ వైపు వెళ్లే ప్రధాన రహదారికి అడ్డంగా విద్యుత్ తీగ లైను తెగే పరిస్థితిలో ఉండగా గమనించిన ఎస్సై హటావుడిన సంబంధిత విద్యుత్ అధికారులను రప్పించి విద్యుత్ ప్రమాద నివారణలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉగ్రవాదాన్ని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**వరంగల్ సిటి నవంబర్12 ప్రభాతవార్త**

దేశంలో శాంతి భద్రతలను పరిరక్షి ంచి ఉగ్రవాదాన్ని అరికట్టడంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.బుదవారం ఎంసి పిఐ(యు)వరంగల్ నగర కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ముక్కెర రామస్వామి అధ్యక్షతన స్థానిక వరంగల్ ఓంకార్ భవన్లో నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో బీహార్లో 65 లక్షల ఓటర్లను తొలగించి,అదే తీరులో అన్ని రాష్ట్రాల్లో బిజెపి అనుకూల ఓటర్లను మాత్రమే జాబితాలోంచి వ్యతిరేక ఓటర్లను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నదని అన్నారు.రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే విధంగా నియంతృత్వ పద్ధతుల్లో వ్యవహరిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు దేశ రాజధాని అయిన ఢిల్లీ నడిబొడ్డున ఎర్రకోట వద్ద,పెహల్గాం లలో ఉగ్రవాదులు బాంబులు పేల్చి ప్రజల ప్రాణాలు బలిగొంటున్న ప్రభుత్వానికి కనీస స్పృహ లేదని ఉగ్రవాదాన్ని అరికట్టి శాంతి భద్రతలను కాపాడడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నగర కార్యదర్శి మాలోత్ సాగర్,సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్,గణిపాక ఓదేలు, పరిమళ,గోవర్ధన్, రాజు,పాష,మల్లికార్జున్,మలోతు ప్రత్యూష,అప్పనపురి నర్సయ్య, రాయినేని ఐలయ్య, రాజేందర్,స్వప్న తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**భీమదేవరపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త:**



ప్రధాన రహదారి పై జరిగే రోడ్డు ప్రమాదాల నివారణకు ముల్కనూర్ పోలీస్ చర్యలు చేపట్టింది. బుధవారం రోజున ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీ చేపడుతూ, అధిక బరువుతోభారీ వాహనా లకు, ట్రాఫిక్ రూల్స్ పాటించండి ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించి,అతివేగంగా వాహనాలు నడిపే డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఒంగోలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్ ముల్కనూర్ ఎస్సై రాజు వంగర ఎస్ఐ దివ్య వివిధ పోలీస్ స్టేషన్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బీసీలను విభజిస్తూ కుట్రలు చేస్తున్న ఆధిపత్య కులాలు

### - శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 12 ప్రభాతవార్త :**

బీసీలను కులాల వారిగా, ఇంట్లోని అన్నదమ్ములను సైతం వదలకుండా విభజించుపాలించు అనే పద్ధతిలో అగ్రవర్ణ కులాలు కుట్రలు చేస్తున్నాయని శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీలోని ఎస్డీఎల్సీ ప్రాంగణంలో కాకతీయ యూనివర్సిటీ బీసీ జేఏసీ విద్యార్థి చైర్మన్ ఆరేగంటి నాగరాజు గౌడ్ బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ..రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి, 9వ షెడ్యూల్లో చేర్పించాలనే డిమాండ్ తో నేతృత్వంలో చేపట్టిన బీసీ రిజర్వేషన్ల ధర్మ పోరాట దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సిరికొండ మధుసూదనాచారి బీసీ విద్యార్థి జేఏసీ చేపట్టిన ధర్మ పోరాట దీక్షకు పూర్తి సంఘీభావం తెలిపి, దీక్షలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కొరకు పరాయి దేశస్తుడిపై పోరాడిన భారతదేశ ప్రజలు నేడు వారి హక్కుల కోసం భారతదేశంలోని ఆధిపత్య కులాలపై పోరాటం చేయాల్సిన దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను సృష్టించే బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు లేని కారణంగా అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్నారని, సంపదను సృష్టించేది బీసీలైతే రాజ్యాధికారాన్ని చేబూనిన ఆధిపత్య కులాలు ఆ సంపదను కొల్లగొట్టుతున్నాయన్నారు. బీసీలు ఏకం కాకుండా వారిలోని ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్న ఆధిపత్య కులాల కుట్రలను బీసీ సమాజం ఎప్పటికప్పుడు ఎండగట్టాలని బిసి జేఏసీ నేతలకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సోద రామకృష్ణ, ఈసీ మెంబర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్, దొడ్డేపల్లి రఘుపతి, బోనగాని యాదగిరి గౌడ్,రాములు, అజయ్, రాజశేఖర్, అన్వేష్, రవితేజ, నితిన్, వరుణ్ సాయి, బస్కొ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకు బయలుదేరిన అన్నదాన సామాగ్రి

**వరంగల్ సిటీ నవంబర్ 12 ప్రభాతవార్త**




అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప మహా అన్నప్రసాదం రెండు డిసిఎం వాహనాల్లో తరలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం వివిధ ప్రాంతాల నుండి అన్నదానం కొరకు సమకూర్చిన సామాగ్రి బియ్యము, పప్పులు, నూనె, ఇతర సామాను పూర్తి వంట సరుకులతో ట్రస్ట్ సభ్యులు బయలు దేరారు. సుమారు 6 టన్నుల వస్తు సామాగ్రి తెలంగాణ నుండి శబరిమలకు చేరిన తర్వాత నీలక్కల్ ప్రాంతంలో విడది ఏర్పాటు చేసి అయ్యప్ప దర్శనం కోసం అన్ని రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులకు అన్నప్రాసదం వితరణ చేస్తున్నట్లు ట్రస్ట్ భాద్యులు తెలిపారు. అన్న ప్రసాద వితరణకు సహజరించిన భక్తులకు ట్రస్ట్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. సిరిసెట్టి రాజేష్ గౌడ్, కర్నాసిద్దు, వెంకట సాయిలు, ఆకుల వెంకటేష్, వెల్ది నాగరాజు, పల్లె నిఖిల్, పోలసాని కార్తీక్, ఇరుపా రాజు అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి వనభోజనాలకు ఐకమత్యం చాటండి

### పద్మశాలి గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్ బాబు

### స్థలం పరిశీలన చేసిన ఉమ్మడి వరంగల్ పద్మశాలి నేతలు

**వరంగల్ సిటీ నవంబర్ 12 ప్రభాతవార్త**

పద్మశాలి కార్తీక మాసం వనభోజనాలతో పద్మశాలి బంధువులు ఐకమత్యం చాటాల్సిన అవసరం ఉందని పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్ బాబు పేర్కొన్నారు. బుధవారము వరంగల్ జిల్లా పట్టణ పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజన మహోత్సవం కోసం ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ ను జిల్లా పద్మశాలి సంఘం నాయకులు పర్యవేక్షి ంచి తగు పనులను చేపట్టారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో ఏర్పాటు చేస్తున్న వనభోజన కార్యక్రమాలకు పెద్ద ఎత్తున పద్మశాలి కుల భాంధవ్యులు హాజరవుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ కుటుంబ పండుగలా చొరవ తీసుకొని కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈసారి కూడా ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున కుటుంబ సభ్యులకు పాల్గొని కార్తీకమాస వనభోజనాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్, జిల్లా కో ఆర్డినేటర్ వడ్నాల నరేందర్, పట్టణ అధ్యక్షులు డఎస్. మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంటల రాజు, యువజన అధ్యక్షులు బేతి అశోక్ బాబు, సంఘ నాయకులు మార్గం యెల్లయ్య, బాసాని శ్రీనివాస్, కూచన క్రాంతి కుమార్, ఆడెపు వెంకటేష్, గోరంటల మనోహర్, కొంత సంగీత్, గుండు కామేశ్వర్, బైరి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు



# అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పోస్టర్ ఆవిష్కరించారు. ఈనెల 12నుండి 19వరకు వారం రోజుల వరకు జరిగే వివిధ కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలన్నారు. ఈనెల 13న వృద్ధాశ్రమాలలో ఆటల పోటీలు, వినోద కార్యక్రమాలు ఉంటాయని, 14న వయోవృద్ధులకు ఉచిత ఆరోగ్య శిబిరాలు, 15న



సీనియర్ సిటిజన్స్ హక్కులపై అవగాహన ర్యాలీ, 17న జిల్లాస్థాయిలో వృద్ధుల చట్టాలపై ఆరోగ్యం, మరుకైన వృద్ధాప్యంపై అవగాహన కార్యక్రమం ఉంటుందని, 18న గ్రామస్థాయిలో సర్పంచ్ ఇతర ప్రతినిధుల అవగాహన కార్యక్రమాలు, 19న జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం నిర్వహణతో ముగుస్తుందని జిల్లా కలెక్టర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. కోదండరాములు, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు కన్నావరుశురాములు, హరిబాబు, క్యాథరిన్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్స్ వారు సిద్ది మల్లయ్య, మల్లారెడ్డి, రామస్వామి, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ రాజు, స ఖీ రేణుక, డి.సి.పి.ఓ రవికాంత్, డీఎంపి శారద, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# ఘనంగా కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**జనగామ టౌన్, నవంబరు 12 ప్రభాతవార్త :**



కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం జనగామ కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కుమారుడు, పార్టీ రాష్ట్ర యువ నాయకులు జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో బచ్చన్నపేట మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ కుటుంబ సభ్యుల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్‌తోపాటు జిల్లా, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మామిడాల ఆగులు కుటుంబానిన ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**- సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు పొదల నాగరాజు**

**రఘునాథపల్లి, నవంబరు 12 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలకేంద్రంలో ఐకెపి సెంటర్‌లో లారీలోడు చేసుకుంటూ పనిఒత్తిడితో స్ట్రోక్‌వచ్చి చనిపోయిన హమాలీ కార్మికుడు మామిడాల ఆగులుకు భార్యరేణుక, కుమారుడు ఆదర్శ్, కుమార్తె ఉన్నారని, ప్రభుత్వం 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పొదల నాగరాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండలనాయకులు, హమాలి మండల నాయకులు కదారి ఆంజనేయులు, షాడ వెంకటయ్య, దేవర రమేష్, కదారి యాదగిరి, జలగం శీను, మహేందరు, నరసయ్య, వీరస్వామి, ఖాజా, సలీం, రాజు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో హమాలీ కార్మికుడు మృతి

**నర్మెట/రఘునాథపల్లి, నవంబరు 12 ప్రభాతవార్త :**



నర్మెట మండలంలోని మచ్చుపహాడ్‌కు చెందిన హమాలీ కార్మికుడు మామిడాల ఆగులు (55) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. రఘునాథపల్లిలోని ఐకెపీ ధాన్యంకొనుగోలు కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నక్రమంలో ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో ఆయనను జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా, అప్పటికే ఆయన మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. దీంతో మృతుని కుటుంబానికి తక్షణసాయంగా ఐదులక్షలపరిహారం అందించి ఆదుకోవాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు పొదల నాగరాజు, కదారి ఆంజనేయులు, వెంకటయ్య, దేవర రమేష్, వీరస్వామి, శ్రీనివాస్, మహేందర్, ఖాజా, సలీం, హమాలిసంఘాల నాయకులు కోరారు.

# సీఎంను కలిసిన ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుధవారం కలిసారు. ఈ సందర్భంగా ఆయన పలు అభివృద్ధి పనులకు కొరతగా ఉన్న నిధులను మంజూరి చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఎం నిధులను విడుదల చేస్తామని హామి ఇచ్చారు.

# టీఆర్ఎస్ హయాంలోనే కులవృత్తులకు పెద్దపీట

**నర్మెట, నవంబరు 12 ప్రభాతవార్త :**



గత ప్రభుత్వ హయాంలోనే కేసీఆర్ కుల వృత్తులకు పెద్దపీట వేశారని నర్మెట మండలశాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ అన్నారు. మండలంలోని గండిరామారం, మల్లన్నగండి బొమ్మకూర్ రిజర్వాయర్లలో ఉచిత చేపపిల్లలను వదిలిన సందర్భంగా వారు మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుల వృత్తులను ప్రోత్సహించిన కాలం స్వర్ణయుగము అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగురవేయాలని ప్రతీకార్యకర్త ఆ దిశగా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ శంకర్‌నాయక్, నాయకులు గుడికందుల నరహరి, నిమ్మన బోయిన మల్లేశం, యాట క్రాంతికుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**తరిగొప్పుల, నవంబరు 12 ప్రభాతవార్త :**

జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి కుమారుడు, కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తరిగొప్పుల మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. మృదుస్వభావి, సౌమ్యులు అయిన ప్రశాంత్‌రెడ్డి మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని మండల అధ్యక్షుడు యాదగిరి కోరుకున్నారు. కార్యక్రమంలో జనగామ జిల్లా మాజీ ఎస్టీసెల్ అధ్యక్షుడు సంపత్ నాయక్, జిల్లా కార్యదర్శి శివన్న, ఎర్రవెల్లి పోచయ్య, పింగిలి ఇంద్రారెడ్డి, సిరిగిరి దాసు, తరిగొప్పుల గ్రామఅధ్యక్షులు పండుగ కనకయ్య, బత్తులవెంకటేష్, చెన్నూరి మహేందర్, ఐరుమళ్ళ సమ్మయ్య, దామెర జోసెఫ్, గోరంతలా వీరన్న, చెన్నూరి రామచంద్రు, తలకోకుల రవి, కొయ్యడ యాదగిరి, ఇస్సాకు, ఎడ్ల నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

**దుగ్గొండి, నవంబర్ 12, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ చేతుల మీదుగా రేపూరి విజేందర్‌రెడ్డికి ఒక లక్ష 28వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రచార కార్యదర్శి కూర తోట సురేష్, క్లస్టర్ ఇంచార్జ్ బొల్లెపెల్లి రాము, గ్రామ పార్టీ అధ్యక్షులు పసుల సదానందం, సీనియర్ నాయకులు దుద్దె కుమారస్వామి, కక్కెర్ల అశోక్, బొల్లెపెల్లి చేరాలు, బొల్లెపల్లి వెంకన్న, కోయిల సాంబయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



# యోగా తరగతుల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

**నర్మెట, నవంబరు 12 ప్రభాతవార్త :**



నర్మెట మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తాత్కాలిక ప్రాతిపదికన యోగా తరగతులను నిర్వహించుటకు శిక్షకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పుష్పకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు ఈనెల 14న ఉదయం 11గంటలకు పాఠశాలలో నేరుగా హాజరు కావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# బాలల అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలి

నర్సంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త



బాలల(మానవ) అక్రమ రవాణాపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సీడీపీవో మధురిమ అన్నారు. నర్సంపేట పట్టణంలోని తెలంగాణా మైనారిటీ బాలికల రెసిడెన్సియల్ పాఠశాలలోస్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ప్రతిభ స్వచ్ఛంధ సేవా సంస్థల ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ వారి సహకారంతో బాలల (మానవ) అక్రమ రవాణా నిర్మూలన అనే అంశం పైన బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ ఎర్రబెల్లి శ్రీపాల అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న నర్సంపేట సీడీపీఓ బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆడపిల్లలు ధైర్యంగా సమస్యలను ఎదిరించే స్థాయికి ఎదగాలని పిలుపు నిచ్చారు. సమస్యల పైన అవగాహన కలిగి ప్రశ్నిస్తేనే సమస్యలకు పరిస్కారం లభిస్తుందని అన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల నిరంతరం అప్రమత్తగా ఉండి తగిన రక్షణ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. షీటీంఎస్ఐ స్వాతి ఆడపిల్లలను ఉద్దేశించి మాట్లాడుచు ఆడపిల్లల, మహిళల రక్షణకు షీ టీం కృషి చేస్తుందని తెలియజేశారు. షీ టీం కు ఆడపిల్లల, మహిళల పిర్యాదుల గురించి వివరించారు. ఆడపిల్లలు అపరిచిత వ్యక్తులు పెట్టే ప్రలోభాలకు లొంగ కుండా నిరంతరం అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అపరిచిత వ్యక్తుల ప్రవర్తన పట్ల ఏమాత్రం అనుమానం కలిగినా వెంటనే పోలీస్100, చైల్డ్ హెల్ప్ లైన్1098 టోల్ ఫ్రీ నంబర్స్ కి ఉచిత కాల్ ద్వారా సమాచారం అందించి రక్షణ పొందాలని తెలిపారు. స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుచు ముఖ్యగా ఆడపిల్లలు, మహిళలే అక్రమ రవాణాకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లైంగిక వ్యాపారం కొరకు ఎక్కువగా అక్రమ రవాణా జరుగుతున్నదని తెలిపారు. నిరంతర అప్రమత్తతే దీనికి పరిష్కారమని తెలిపారు. అనంతరం బాలికలకు అక్రమ రవాణాకు ఎలా గురి అవుతున్నారు, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వాల్ పోస్టర్స్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు, కన్స్యూమర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, ప్రతిభ సంస్థ ఉపాధ్యక్షులు బోయిని వెంకటస్వామిలు కూడా ఆడపిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. ఈకార్యక్రమం లో ఉపాధ్యాయ సిబ్బంది నాగలక్ష్మి ్మ, సౌమ్య, సలీమా, శ్రీలేఖ, షీటీం నుండి మహిళా కానిస్టేబుల్ సౌమ్య, హోమ్ గార్డ్ లు రఫీ, రమేష్ బాలికలు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## బహుజన రాజ్యాధికార పార్టీలో చేరికలు

నర్సంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త



పట్టణంలో బహుజన్ రాజ్యాధికార పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాముల పైడి అధ్యక్షతన జరిగిన సమావేశానికి బహుజన్ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశరపు రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల రవి ముదిరాజ్ హాజరై ఈ సమావేశంలో చెన్నారావుపేట మండలానికి చెందిన సీనియర్ దళిత నాయకులు మంచాల వెంకటేశ్వర్లు సంగం మండలానికి చెందిన సీనియర్ దళిత నాయకులు గునిగంటి రమేష్ కొండి రాజు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జన్ను సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో బహుజన్ రాజ్యాధికారం పార్టీ బలమైన రాజకీయ శక్తిగా ఎదగాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిస్తూ బహుజన మహనీయుల ఆశయాల సాధన బహుజన రాజ్య స్థాపన అంతిమ లక్ష ్యంగా బహుజన్ రాజ్యాధికారం పార్టీ ప్రజల కోసం ప్రజల పక్షాన పనిచేస్తుందని ఒక రాజకీయ ఆశయం లక్ష ్యం తో ఏర్పడినదే బహుజన్ రాజ్యాధికారం ( బి ఆర్ పి) ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీరాముల పైడి ఎండి సాహిదా బుర్రి సాంబలక్ష్మి ్మ మంచాల వెంకటేశ్వర్లు కొండి రాజు గునిగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ అక్రోశ సభను విజయవంతం చేయాలి

నర్సంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త



ఈ నెల 15న కామారెడ్డిలో జరిగే బీసీ అక్రోశ సభను విజయవంతం చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ స్టేట్ కోఆర్డినేటర్ ముంజాల రాజేందర్ అన్నారు. బుధవారం పట్టణంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో 42శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం 15వ తేదిన కామారెడ్డిలో జరగబోయే బీసీ అక్రోశ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నర్సంపేట మండల కోఆర్డినేటర్ సంగాల శివకృష్ణ, వరంగల్ కోఆర్డినేటర్ రామగిరియాదగిరిస్వామి, కొండా శ్రీశైలం, గట్ల రాజు, బొక్క సందీప్, డబ్బేటా భరత్‌కుమార్, వక్కల యాదగిరి, కందికొండ సదానందం, బాషపాక వనరాజు, కోమాండ్ల మల్లయ్య, దండెం స్వామి, పోశాల నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

నెక్కొండ, నవంబర్ 12, ప్రభాతవార్త



నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మాతంగి ప్రభాకర్ చిత్రపటానికి మండల బిఆర్ఎస్ నాయకులు పూలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్నసుదర్శన్ రెడ్డితో పాటు నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, పీఎసీఎస్ చైర్మన్ మారం రాము, మాజీ జడ్పీటీసీ సరోజహరికిషన్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, మాజీ మండల అధ్యక్షులు గాదె భద్రయ్య, సూరిపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చార్ల సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మారంపల్లి కొమ్మలు, నాయకులు దొమ్మటి పురుషోత్తం, చార్ల మోహన్ రెడ్డి, పూజారి సాంబయ్య, గడ్డం సురేష్, మాతంగి రాజు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు

ఖానాపురం, నవంబర్ 12, ప్రభాతవార్త



జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు. స్థానిక పోలీస్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ మంగళవారం ఖానాపురం శివారు హెచ్‌పి పెట్రోల్ పంప్ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఆటోలో ఉన్న నలుగురు వ్యక్తులు వ్యవహరించిన తీరు అనుమానస్పదంగా కనపించడంతో వారిని పట్టుకొని విచారించగా కొత్తగూడెం మండలం పాల్వంచ గ్రామానికి చెందిన మాలోతు శివ, భూక్య అభిరామ్, గుడిబండ్ల రాము, సుజాతనగర్‌కు చెందిన ద్రాక్ష సుధాకర్‌లు ఒక ముఠాగా ఏర్పడి పెద్దమ్మగడ్డతండాకు చెందిన నరేష్ అనే వ్యక్తివి ఐదు గొర్లు, నర్సంపేట పాఖాల రోడ్డులో 41 పిల్లర్ బాక్సులను దొంగతనం చేసినట్లు ఎస్ఐ తెలిపారు. దొంగతనాలకు ఉపయోగిస్తున్న ఆటోను స్వాధీనం చేసుకొని వీరి నుండి 25 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకొని, అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు. సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ రమేష్, జంపయ్య, కానిస్టేబుల్లు సుమన్, రమేష్, సీతారామ్, వీరస్వామి, విజయ్‌కుమార్, విజయానంద్, ప్రదీప్, హోమ్‌గార్డులు ఎర్రయ్య, రాంబాబులు పాల్గొన్నారు.

## సీసీఐ సెంటర్ ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

నెక్కొండ, నవంబర్ 12, ప్రభాతవార్త

నెక్కొండ పట్టణంలో దుర్గా కాటన్ ఇండస్ట్రీస్‌లో బుధవారం సీసీఐ సెంటర్‌ని నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రైవేటు దళారుల వద్ద విక్రయించకుండా సీసీఐ సెంటర్‌కు తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమం లో నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దొడ్డ విజయ్, కొత్తపల్లి రత్నం, తాల్లూరి నర్సింహా స్వామి, మార్కెట్ సెక్రటరీ కృష్ణ మీనన్, దుర్గ కాటన్ మిల్లు లీస్ నరేందర్ రెడ్డి, వ్యాపారస్థులు, దాదువాయిలు, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.



## వయోవృద్ధుల సంక్షేమానికి సహకరించాలి

చెన్నారావుపేట, నవంబర్ 12, ప్రభాతవార్త

వయసు పైబడిన వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వాలు సహకరించాలని వయోవృద్ధుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ అన్నారు. వయోవృద్ధుల వారోత్సవాల కార్యక్రమాల సందర్భంగా ఈ నెల 12 నుండి 19 వరకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా బుధవారం సంఘం సభ్యులంతా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. ముఖ్యంగా వయోవృద్ధులు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతారు కావున ప్రభుత్వం సకాలంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందించాలన్నారు. అలాగే అన్ని మండల కేంద్రాల్లో నియోజకవర్గ స్థాయిలో వయో వృద్ధుల కోసం వసతీ గృహాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం ప్రభుత్వం కాని, దాతలు కాని ముందుకు రావాలన్నారు. ఈ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షులు వరంగంటి మల్లయ్య, ట్రెజరర్ వరంగంటి కుమారస్వామి, ముత్యం సాంబయ్య, గాండ్ల కృష్ణమూర్తి, కాసుల ఉపేంద్రచారి, కేతిడి సమ్మిరెడ్డి, కంది నారాయణరెడ్డి, గట్ల కృష్ణయ్య, పరకాల కొమురయ్య, దొనికెల వీరయ్య, తోట ఆనందం, తడుక నర్సయ్య, మోతె సుగుణమ్మ పాల్గొన్నారు.



# బిసి ధర్మ పోరాట దీక్షను విజయవంతం చేయండి

**భూపాలపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త**

బీసీ జేఏసీ చైర్మెన్ ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు 13న జిల్లా కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే బీసీల ధర్మపోరాట దీక్షను విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాటికంటి రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బాతాల రాజన్న భవన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు రాజ్యాంగాన్ని సవరించి, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల బిల్లును 9వ



షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు అష్టాంగ ఆందోళనల కార్యక్రమాలలో భాగంగా రేపు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా బీసీ జేఏసీ నేతలు, బీసీ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, బీసీ మేధావులు, బీసీ ఉద్యోగస్తులు, బీసీ విద్యార్థి, యువజన, మహిళ సంఘాల నాయకులు, ఈ బీసీ ధర్మ పోరాట దీక్షలో పాల్గొని విజయవంతం చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నాము. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారగోని ఎల్ల స్వామి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు లింగయ్య, జిల్లా మహిళ అధ్యక్షురాలు ఎద్దు పుష్ప, జిల్లా కార్యదర్శి యాసోజు మాధవాచారి , జిల్లా నాయకులు ఎంజాల రమేష్, చింతల నర్సయ్య, చింతల లత, యూత్ జిల్లా అధ్యక్షులు మద్దెల విజయ్ తదితరులు పాల్గొన్నారు .

# ట్రైనీ ఐఏఎస్‌ల స్టడీ టూర్

**భూపాలపల్లి**

**మున్సిపాలిటీలో సందర్శన**

**భూపాలపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త**

స్టడీ టూర్ లో భాగంగా నూతన ట్రైనీ ఐఏఎస్ అధికారుల భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులను పరిశీలన చేసి, ఇతర కార్యక్రమంలో పాల్గొన్నారు. పురపాలక కార్యాలయము భూపాలపల్లి యందు స్టడీ టూర్ లో భాగంగా నూతన ట్రైనీ ఐఏఎస్ లు వివిధ అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగినది. పురపాలక సంఘ కార్యాలయ పరిధిలో గల డీ డ్రై రిసోర్సెస్ సెంటర్, వెస్ట్ కంపోస్ట్ షెడ్డు మరియు డంప్ యార్డులను పరిశీలించడం జరిగినది. అక్కడ జరిగే పనులను గూర్చి అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది తదుపరి ఫికల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ని సందర్శించే అక్కడ జరిగే పనులను అడిగి



తెలుసుకోవడం జరిగింది. దాని తర్వాత మెప్మా ఆధ్వర్యంలో గల సి ఆర్ సి బిల్డింగ్ లో ఎస్ హెచ్ జి మెంబర్స్ మరియు స్ట్రీట్ వండర్స్ తో ఏర్పాటు చేయబడిన సమావేశంలో పాల్గొని వారి యొక్క సమస్యలను మరియు వారి విధులు గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. జంగేడు పరిధిలోగల కస్తూరిబా గాంధీ స్కూల్ ,జూనియర్ కాలేజీ నందు విద్యార్థులతో కలిసి శ్రమదానంలో పాల్గొన్నారు. ఇందులో విద్యార్థులతో మాట్లాడుతూ వారికి గల సౌకర్యాలు, సమస్యలు మరియు ఇతర విషయాల గురించి ముచ్చటించడం జరిగినది, 15వ వార్డు కాకతీయ కాలనీ యందు స్లమ్ ఏరియాను సందర్శించి అక్కడ గల ప్రజలతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సునీల్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ బి మానస, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ అశోక్ కుమార్, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ బి రాజేశ్వరి, మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ జి నవీన్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం దేవేందర్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# కార్మిక సంక్షేమం, సింగరేణి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**భూపాలపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త**

సింగరేణి గని కార్మికుల సంక్షేమం సంస్థ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో జరిగిన జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో సింగరేణి కార్మికుల సంక్షేమం, అభివృద్ధి అంశాలపై ఉచితంగా చర్చించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్, స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యులు బి జనక్ ప్రసాద్ ను భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ పశునూటి రాజేందర్, సీనియర్ నాయకులు కొలిపాక నర్సింగ రావు తదితరులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో సింగరేణి కార్మికుల సమస్యలు, సంక్షేమం, మరియు సంస్థాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను ప్రతినిధులు ప్రస్తావించారు. చర్చించిన ముఖ్యాంశాలు: 1. సింగరేణి కార్మికుల చిరకాల వాంఛ అయిన సొంతింటి కల సాధనకు ప్రణాళిక రూపొందించి వెంటనే అమలు చేయడం. 2. కోల్




ఇండియా మరియు సింగరేణి అధికారుల వలె, పెర్క్స్ పై కట్టిన ఆదాయపన్నును యాజమాన్యమే భరించేలా చర్యలు చేపట్టడం. 3. మారుపేర్ల మార్పు, విజిలెన్స్ సమస్యలను వెంటనే పరిష్కరించడం. 4. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయడం. 5. మెడికల్ అటెండెన్స్ రూల్స్‌లో మార్పులు చేయడం. 6. అన్ని గనుల్లో విశ్రాంతి షెల్టర్లు ఏర్పాటు చేసి, కార్మికుల సామాన్ల భద్రత కోసం లాకర్లతో కూడిన అల్మారీలను నిర్మించడం. 7. డిజిగ్నేషన్ మార్పులు:సెక్యూరిటీ గార్డ్ !! సెక్యూరిటీ కానిస్టేబుల్‌స్టాఫ్ నర్స్ !! జూనియర్ నర్సింగ్ ఆఫీసర్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్, ఛీఫ్ నర్సింగ్ ఆఫీసర్‌ల్యాబ్ టెక్నీషియన్ !! జూనియర్/సీనియర్/ఛీఫ్ ల్యాబ్ టెక్నీషియన్‌ఫిట్టర్/ఎలక్ట్రీషియన్ !! జూనియర్/సీనియర్ టెక్నీషియన్‌జనరల్ మజ్దూర్ !! జనరల్ అసిస్టెంట్‌బదిలీ వర్కర్ !! జనరల్ అసిస్టెంట్ (ట్రైనీ)శాంప్లింగ్ మజ్దూర్ !! ల్యాబ్ అసిస్టెంట్ 8. ప్రొమోషన్ పాలసీ !! క్యాడర్ స్కీమ్ పునర్నిర్మాణం:సర్వే స్టాఫ్, కెమిస్టులు, అటవీ విభాగం ఉద్యోగులు, పారా మెడికల్ స్టాఫ్, ప్రాజెక్ట్ ఆఫీస్ అసిస్టెంట్లు, మెల్టర్స్, క్లర్క్స్, ఎస్ అండ్ పిసి స్టాఫ్, ఎంవి డ్రైవర్లకు పూర్తి స్థాయి క్యాడర్ స్కీమ్ , ప్రమోషన్ పాలసీ అమలు. 9. డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరో అవకాశం కల్పించటం. 10. ఎన్ వన్ విధానం రద్దు చేయడం. 11. కార్పొరేట్ మెడికల్ బోర్డు వద్ద అన్ఫిట్ కానీ ఉద్యోగులకు మరోసారి మెడికల్ బోర్డుకు హాజరయ్యే అవకాశం ఇవ్వడం. 12. సింగరేణి వ్యాప్తంగా ఖాళీలను ఇంటర్నల్ అభ్యర్థులచే భర్తీ చేయడం. సమావేశం ముగింపులో సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ త్వరితగతిన చర్యలు తీసుకునేలా యాజమాన్యం మరియు ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుసుమ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఈనెల 16న పద్మశాలి ఉద్యోగుల సంఘం ఎన్నికలు

**భూపాలపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఈనెల 16న నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జిల్లా ఎన్నికల అధికారి పిట్ట ఉమాదేవి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యుడు ఈనెల 16న ఉదయం 9 గంటలకు జరిగే జిల్లా కమిటీ ఎన్నికలలో పాల్గొనాలని కోరారు. భూపాలపల్లి పట్టణంలోని మంజూరు నగర్ బంగ్లాస్ ఏరియా ఇల్లందు క్లబ్లో జరిగే జిల్లా కమిటీ ఎన్నికలకు సభ్యులందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు 23 మంది కార్యవర్గం ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఏర్పడి మూడు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ఈ ఎన్నిక నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.

## బీసీ ఆక్రోశ సభను విజయవంతం చేయండి

**భూపాలపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త**

బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నవంబర్ 15న జరిగే బీసీ ఆక్రోశ సభ కరపత్రాలను బుధవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ క్యాతం మహేందర్ మాట్లాడుతూ గత 78 సంవత్సరాల స్వతంత్ర భారత ప్రయాణంలో దేశ జనాభాలో మెజారిటీ అయిన బీసీలు ప్రతి రంగంలోనూ అణచివేయబడ్డారు. రాజకీయ, ఆర్థిక, విద్యా ,ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఎక్కడ కూడా వారికి జనాభా నిష్పత్తికి సరిపడా ప్రాతినిధ్యం లేదు. రాజకీయంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేవు ,అందువల్ల చట్టసభలలో వారి ఉనికి నామ మాత్రమే. ఉద్యోగాలు మరియు విద్యా రంగాల్లో కూడా రిజర్వేషన్లు పూర్తిగా అమలు కావడం లేదు. రాష్ట్రంలో 130 కులాల బీసీ సమూహం రెండు కోట్ల నలభై లక్షల జనాభా ఉండగా ,వారు పొందుతున్న రిజర్వేషన్ కేవలం 29 శాతం మాత్రమే, కేంద్రంలో రిజర్వేషన్లు 1993 నుంచి అమలు కాగా, రాష్ట్రంలో 1972 నుంచి అమలు కావడంతో లక్షలాది బీసీ యువత ఉద్యోగాలు ,విద్యా అవకాశాలు కోల్పోయారు, ఆర్థికంగా వ్యాపార రంగంలో కూడా బీసీల ఉనికి లేనట్లుగానే ఉంది. ఈ పరిస్థితుల్లో బీసీ సమాజం" మా వాటా మాకు కావాలి మా అధికారం మాకు కావాలి" అనే నినాదంతో మేల్కొని తమ న్యాయబద్ధమైన హక్కుల కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడినవి. హిస్సా ,ఇజ్జత్, హుకుమత్ కొరకు పోరాడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. 42శాతం రిజర్వేషన్ ను భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలనని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కలిపాక రవి, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కో ఆర్డినేటర్ కొత్తూరి రవీందర్, అడ్డగట్ల శ్రీధర్, వంగపండ్ల రాజయ్య యాదవ్, కనుకం మల్లన్న, ముత్యాల రవికుమార్, నాయి భిక్షపతి గౌడ్, మిరియాల మల్లన్న వడ్డెర సంఘం మండల అధ్యక్షులు మంతెన రాకేష్, తిరుపతి రేణుకుంట్ల మహేష్ ,శిలపాక హరీష్, మంత్రి రాజబాబు, కడపాక రవి తదితరులు పాల్గొన్నారు.



# పంటనమోదు, ఎరువుల కార్డుల పంపిణి

## -ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం,నవంబర్12,ప్రభాతవార్త: మండలంలో ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానిని అధిగమించేందుకు ప్రతి రైతుకు పంట నమోదు సమగ్ర ఎరువుల యాజమాన్య కార్డు అందించి వాటి ద్వారా ఎరువులు, విత్తనాల పంపిణీ చేయడం జరుగుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపేట రైతువేదికలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రైతులకు కార్డులను పంపిణీ చేసి మాట్లాడుతూ రైతులు ఎరువులు, విత్తనాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా రోల్‌మోడల్‌గా చేసేందుకు



బయ్యారం మండల వ్యవసాయ అధికారి కె.రాజు వినూత్నంగా ఆలోచించి ప్రతి రైతుకు కార్డు అందించి దాని ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాల పంపిణీ సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, సాగుచేసే ప్రతి రైతుకు ఎరువుల పంపిణీ కార్డులను ఏఈవోల ద్వారా ఆయా క్లస్టర్‌లలోని వ్యవసాయ అధికారులు పంపిణీ చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తారని ఎమ్మెల్యే అన్నారు. దీనిని రూపకల్పన చేసిన ఏవో రాజును ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, డివిజన్ వ్యవసాయ అధికారి శ్రీనివాస్, తహశీల్దారు నాగరాజు, ఎంపిడివో దీపిక, మాజీ సొసైటి చైర్మన్ మధుకర్‌రెడ్డి, భూక్య ప్రవీణ్‌నాయక్, ఏఈవోలు ఫయాజ్, నాగరాజు, తేజస్విని, అఖిల్, మండల రైతులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఛలో సంగారెడ్డి గోడపత్రిక ఆవిష్కరణ

గార్ల,నవంబర్12,ప్రభాతవార్త:



తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం జిల్లా ప్రధాన కార్యదర్శి బైరపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ నెల 18న సంగారెడ్డిలో జరిగే మెడికల్ యూనియన్ రాష్ట్ర నాలుగవ మహాసభ గోడపత్రికను మహబూబాబాద్ వైద్య విధాన పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ చింత రమేష్, కమ్యూనిటి హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ గౌడ్, సిఐటియు జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో కమ్యూనిటి సెంటర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చింత రమేష్ మాట్లాడుతూ ఇటీవల రెగ్యులర్ కాంట్రాక్టర్, ఔట్‌సోర్సింగ్, శానిటేషన్ సిబ్బంది కోసం టిఎంహెచ్‌యు, సిఐటియు యూనియన్ ముందుండి పోరాటం చేయడం సంతోషించతగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరాజు, మన్సూర్, అశోక్, నర్సయ్య, బావ్‌సింగ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేగం కన్నా ప్రాణం మిన్నా

### -పోస్టర్ ఆవిష్కరించిన ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



వేగం కన్నా ప్రాణం మిన్నా అని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. బుధవారం లయన్స్‌క్లబ్ అధ్యక్షులు డాక్టర్ వీరన్న ఆధ్వర్యంలో సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డుపై వేగంగా ప్రయాణించి ప్రమాధాలకు గురైె కన్న తల్లిదండ్రులకు శోకాన్ని మిగల్చొద్దన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. లయన్ జెడ్సి వెంకట్‌రెడ్డి, అనుముల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -డిఎస్పి తిరుపతిరావు

మహబూబాబాద్ టౌన్,నవంబర్12,ప్రభాతవార్త: నేటి సమాజంలో సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి తిరుపతిరావు సూచించారు. బుధవారం ఈనాడు ఈటీవీ ఆధ్వర్యంలో స్థానిక మోడల్ స్కూల్లో జరిగిన అవగాహన సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ సోషల్ మీడియాలో మోసాలు పెరుగుతున్నందున తమ వ్యక్తిగత ఫొటోలు షేర్ చేయొద్దన్నారు. అపరిచిత వ్యక్తులతో ఫోన్ మాట్లాడొద్దన్నారు. ఇంటి దగ్గర తల్లిదండ్రులకు సైబర్‌మోసాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ సర్వయ్య, ఎస్సై దీపిక, బ్లూకోర్టు సిబ్బంది రాందాస్, ఈర్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఉపేందర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## లాడ్జి యజమానులు నిబంధనలు పాటించాలి

### -తనిఖీ చేసిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్,నవంబర్12,ప్రభాతవార్త:



మహబూబాబాద్ పట్టణంలో లాడ్జిలు నిర్వహిస్తున్న వారు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని పలు లాడ్జిల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ లాడ్జిల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు తావులేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. లాడ్జీల్లో బసచేసే వారి నుండి సరైన ధృవపత్రాలు తీసుకోవాలని, పూర్తి వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. చట్టవిరుద్ధంగా ఎవరికి గదులు ఇవ్వరాదన్నారు. అనుమానితుల వివరాలను వెంటనే తమకు తెలియజేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఎస్సైలు అరుణ్ కుమార్, అలీం హుస్సెన్, సూరయ్య, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిపై పర్యవేక్షణ కమిటీ సమావేశం

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ఎం.పి పోరిక బలరాంనాయక్ అధ్యక్షతన జరిగిన స మావేశంలో ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌లు పాల్గొని జిల్లా అభివృద్ధిపై చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సల్‌టొప్పొ, కె.అనిల్‌కుమార్, జిల్లా దిశ కమిటీ సభ్యులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదనరాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

గార్ల,నవంబర్12,ప్రభాతవార్త:



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి గుగులోతు బాలాజీ అన్నారు. బుధవారం గార్ల గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ద్వితీయ శ్రేణి తెలుగు, హింది, పండిత్, పి.ఈటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, సిఆర్‌టి సమస్యను పరిష్కరించి వారికి ఇచ్చిన హామీలను పరిష్కరించాలన్నారు. విద్యాశాఖ మాదిరిగానే గిరిజన సంక్షేమ శాఖలో బదిలీ పద్ధతులు చేపట్టాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాల పోస్టులను మంజూరు చేయాలని అన్ని ప్రాథమిక పాఠశాలల పిఎస్ హెచ్‌ఎంలు పోస్టులను మంజూరు చేయాలని 317జీవో ధరఖాస్తులను పరిష్కరించాలన్నారు. అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న హాస్టల్ డైలీవేజ్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగయ్య, మేఘ్య, రాము, దేవ్లా, రుక్కి, రాధిక, రాజమణి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో పత్తి దగ్ధం

చిన్నగూడూరు,నవంబర్12,ప్రభాతవార్త:



చిన్నగూడూరు మండలకేంద్రానికి సమీపంలోని రామంద్రుతండాకు చెందిన బాదావత్ శంకర్,వినోదలకు చెందిన 5ఏకరాల పత్తి ఇంటి ఎదుట ఆరబోయగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మెరుగులు పత్తిపై పడగా మంటలు చెలరేగాయి. పరిస్థితిని గమనించిన తండావాసులు నీళ్ల చల్లగా దాదావు 20క్వింటాళ్ల పత్తి షార్ట్‌సర్క్యూట్‌తో నల్లబారిపోయింది. దీంతో రైతు తాను ఆరు నెలలుగా కష్టపడి పండించిన పత్తిపంట చేతికొచ్చే సమయంలో ఇలా కావడంతో కుటుంబం మొత్తం దుఖాదాయంలో మునిగారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

# కొనుగోలు కేంద్రాల పరిశీలన : కలెక్టర్

నెల్లికుదురు,నవంబర్ 12,ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు చేస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం రామన్నగూడెం, మునిగలవీడు వరి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వరి కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న సేకరణ కార్యక్రమాలను పరిశీలించి, రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులను రైతులకు ఎటువంటి ఇబ్బందులు



కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని సందర్శించి, విద్యార్థుల విద్య, వసతి మరియు భోజన సదుపాయాలను పరిశీలించారు. సంబంధిత అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తాహిసీల్దార్ చంద నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## గొర్రెల కాపరి మృతి

నర్సింహులపేట నవంబర్ 12 ప్రభాత వార్త



గొర్రెలు మేపడానికి వెళ్లి ఊదరి యాదగిరి(64)చనిపోయిన సంఘటన నర్సింహులపేట శివారు పామాయిల్ తోటలో బుధవారం చోటుచేసుకుంది. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా శరీరంపై విద్యుత్ షాక్ తగిలి కాలిన గాయాలతో చనిపోయి ఉండడాన్ని గమనించారు. కుమారుడు ఉదరి అనిల్ తన తండ్రి మరణం పై కరెంట్ షాక్ తగిలి చనిపోయినట్లు అనుమానం ఉన్నదని ఫిర్యాదు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

# జాతీయ కరాటే టోర్నమెంట్‌లో కృష్ణవేణి విద్యార్థుల మెరుపు ప్రదర్శన

### బంగారు, రజత, కాంస్య పతకాలతో గోదావరిఖని విద్యార్థుల ఘనత

గోదావరిఖని ,ప్రభాతవార్త:





గురు షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్‌లో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్‌లో గోదావరిఖని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఘన విజయం సాధించారు. వివిధ విభాగాల్లో ప్రతిభ చాటిన ఈ విద్యార్థులు పలు పతకాలను సొంతం చేసుకొని పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారు అని ప్రిన్సిపాల్ తెలిపారు. సీనియర్ బాలుర బ్రౌన్ బెల్ట్ విభాగంలో టీ. జయసాయి చరణ్ స్పరింగ్ , కాటా విభాగాల్లో బంగారు పతకం గెల్చుకున్నారు. గ్రీన్ బెల్ట్ విభాగంలో టీ. సాయి వైష్ణవి స్పరింగ్‌లో బంగారు, కాటాలో రజత పతకం సాధించారు. వైట్ బెల్ట్ విభాగంలో సాయి రోషన్ కాటాలో బంగారు, స్పరింగ్‌లో కాంస్య పతకాలు గెలుచుకున్నారు. సన్విత్ కాటాలో రజత, స్పరింగ్‌లో కాంస్య పతకం సాధించి ప్రతిభ చూపారు. ఈ ఫలితాలతో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఓవరాల్ గ్రాండ్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. విజేతలకు కరాటే మాస్టర్ పసునూటి చందు, తెలంగాణ చీఫ్ వి. చంద్రశేఖర్ పురస్కారాలు అందజేశారు. విద్యార్థుల అద్భుత ప్రదర్శనపై స్కూల్ కరస్పాండెంట్ డైరెక్టర్ మంజుల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. విద్యార్థులు సాధించిన విజయాలు గోదావరిఖని గర్వించదగ్గవిగా నిలిచాయి" అని వారు పేర్కొన్నారు.

## రాష్ట్ర కౌన్సిల్ ను జయప్రదం చేయండి

నరసింహుల పేట నవంబర్ 12 ప్రభాతవార్త



అఖిలభారత రైతు కూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర కౌన్సిలిన్ జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలోని సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు అనంతరం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నవంబర్ 15 తేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ కామ్రేడ్ కోడి సోమన్న అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఇట్టి సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## కార్పొరేషన్కు ట్రాక్టర్ బహూకరణ

.గోదావరిఖని, ప్రభాత వార్త:

అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె. అరుణ శ్రీ వినతి మేరకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు రామగుండం నగర పాలక సంస్థకు రూ 9.40 లక్షల విలువ చేసే స్వరాజ్ ట్రాక్టర్ ను ట్రాలీ తో సహా బహుకరించారు . పెద్దపల్లి లో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి హెచ్ వెంకటేష్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ హాజరై యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం అపర్ణా రెడ్డి చేతులమీదుగా ట్రాక్టర్ తాళాలు స్వీకరిం చారు. సదరు ట్రాక్టర్ రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయానికి చేరుకుంది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ట్రాక్టర్ ను అందజేస్నినదుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులకు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె. అరుణ శ్రీ కృతజ్ఞతలు తెలిపారు. నగర పాలక సంస్థ పారిశుధ్య అవసరాలకు ఈ ట్రాక్టర్‌ను ఉపయోగించుకుంటామని ఆమె తెలిపారు.

## అందెశ్రీ కీ ఘనంగా నివాళులర్పించిన కళాకారులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త :

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర గీతాన్ని రచించిన రచయిత కవి కళాకారులు అందశ్రీ మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు అని కళాకారుల బృందం అన్నారు మండల కేంద్రంలో బుధవారం ఆయన చిత్రపటానికి కళాకారుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు అందెశ్రీ కుటుంబాన్ని అన్ని రకాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్, సన్నాయి టెంకం చంద్రమోళి,ఎండి రజాక్, పాల శంకర్, బర్ల తిరుపతి, పాల రాములు, సింగర వేణి సదానందం, బి బ్రహ్మన్న, మంథని లక్ష్మయ్య, డాక్టర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపు

పెద్దపల్లి, ప్రభాతవార్త :

కార్మిక, కర్షకుల, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సిపిఐ పార్టీ అని, ఖమ్మంలో జరిగే శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో శతాబ్ది ఉత్సవాల కరపత్రం ఆవిష్కరించి అనంతరం తాండ్ర సదానందం మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న సిపిఐ పార్టీ భారత గడ్డపై ఏర్పడిందని, భారత గడ్డపై 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో నేడు నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టులు మరింత బలపడాలని, దేశంలో బిజెపి ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో బడుగు బలహీన వర్గాల జీవన విధానం మరింత క్లిష్టతరంగా మారిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంలో మైనార్టీలు, క్రిస్టియన్లకు రక్షణ లేకుండా పోయిందని, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచడానికి భారతదేశంలో సిపిఐ పార్టీ అనేక పోరాటాలు చేస్తుందని అన్నారు. కాబట్టి ఖమ్మంలో డిసెంబర్ 26న జరిగే శతాబ్ది ఉత్సవాలకు పెద్దపెల్లి జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగానే కాకుండా 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త ఈ సభకు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పూసాల రమేష్, పట్టణ కార్యదర్శి కల్లపల్లి నవీన్ కుమార్, చంద్రగిరి ఉదయ్, పేర్క సతీష్, మాచర్ల అంజి, తగరం నరేష్, సురేష్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సూచనతో క్రీడాకారిణికి ఆర్థిక సహాయం

నర్సింహులపేట,నవంబర్12 ప్రభాతవార్త

తెలంగాణ అండర్ 19 తైక్వాండో 40 కేజీల విభాగంలో జాతీయ జట్టుకు మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం కౌసల్యాదేవిపల్లి గ్రామానికి చెందిన కొత్త ఎల్లయ్య,సమత దంపతుల కుమార్తె లావణ్య వచ్చే నెలలో జమ్మూ కాశ్మీర్ లో జరగబోయే నేషనల్ గేమ్స్ లో ఆమె పాల్గొననుంది. ఈ సందర్భంగా స్థానిక డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ సూచన మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా మధు ఆమెకు ఆర్థిక సాయం అందజేసారు. లావణ్య ఎంపిక పట్ల ఆమెకు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## సీనియర్ టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

పి ఆర్ సి ప్రకటించాలి

*ధర్మసాగర్ నవంబర్ 12 (ప్రభాతవార్త)*

:బుధవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) కమిటీ సభ్యులు ధర్మసాగర్ మండలం సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా మండలంలోని ఉనికిచర్ల దేవునూరు నారాయణగిరి సాయిపేట ముప్పారం రాపాకపల్లి లోని పలు ప్రాథమిక ఉన్నత పాఠశాలలు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ డి కిరణ్ కుమార్ మాట్లాడుతూ 2010 కన్నా ముందు సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని పీఆర్సీ నివేదికను తెప్పించుకొని వెంటనే ప్రకటించాలని పెండింగ్ బిల్స్ రిలీజ్ చేయాలని క్లాస్ కి ఒక టీచర్ని కేటాయించి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని సీపీఎస్ విధానం రద్దు చేసి అందరికీ పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని కోరారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు మాట్లాడుతూ అన్ని మేనేజ్మెంట్లలో పనిచేస్తున్న




ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ ఇచ్చి ఉచిత వైద్యం అందించాలని రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులకు నెల మొదటి రోజున జీతాలు చెల్లించాలని కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని సమాన పనికి సమాన వేతనం వర్తింపజేస్తూ బేసిక్ పే ఇవ్వాలని తదితర డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచుకాల లింగారావు మండల బాధ్యులు డి సురేష్ ఎ గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు అవగాహన సదస్సు

*కేసముద్రం, నవంబర్ 12, ప్రభాతవార్త*



మహబూబాబాద్ సఖి కేంద్రం వారి ఆధ్వర్యంలో మండలంలోని పెనుగొండ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సఖి కౌన్సిలర్ సరస్వతి మాట్లాడుతూ మహిళలు బాలికలకు ఎలాంటి గృహహింసకి వేధింపులకు గురైనా సఖి కేంద్రం నుండి అందించే సహాయం గురించి వివరిస్తూ మహిళలకు వైద్యం, వసతి న్యాయపరమైన సహాయం ఉచితంగా అందించబడుతుందని తెలిపారు. మహిళలు, బాలికలకు ఎలాంటి సమస్య ఉన్న 181 కి కాల్ చేయాలన్నారు. సఖి న్యాయ సలహాదారు ఉష మాట్లాడుతూ బాధితులకు ఉచిత న్యాయ సహాయము అందించబడుతుందని వివరించారు. హెచ్ఎం యాదగిరి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మీ గ్రామంలో గాని మీ కుటుంబాలలో గాని ఎలాంటి గృహహింస జరిగిన బాల్య వివాహాలు జరిగిన సఖి కేంద్రం వారికి సమాచారం అందించి తగిన సహాయం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బిసి ధర్మపోరాట దీక్షను జయప్రదం చేయాలి

*గూడూరు, నవంబర్ 12, ప్రభాతవార్త*

బిసిజెఏసి రాష్ట్రశాఖ పిలుపు మేరకు ఈనెల 13న గూడూరులో నిర్వహించనున్న బిసి ధర్మపోరాట దీక్షకు మండలంలోని బిసి వర్గాలు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని బిసిజెఏసి గూడూరు మండలశాఖ చైర్మన్ బీర భిక్షపతి, కన్వీనర్ కల్ల విష్ణు, రాష్ట్ర నాయకుడు పెదకాపు కుమారస్వామి కోరారు. గూడూరులో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బిసి జనాభా దామాషా ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు జరిపే విధంగా కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించాలని, పార్లమెంటులో రిజర్వేషన్ల బిల్లు ఆమోదించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూలులో చేర్చాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. రిజర్వేషన్ సాధన



దిశగా బిసిల ఆధ్వర్యంలో చేపడుతున్న ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 13న గూడూరులోని అంబేద్కర్ సెంటర్లో ఒకరోజు ధర్మపోరాట దీక్ష నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని వివిధ రాజకీయపార్టీలకు చెందిన బిసి నాయకులు, బిసి కుల సంఘాలు, విద్యార్థి, ఉద్యోగ సంఘాల నుండి పెద్దెత్తున తరలివచ్చి పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో బిసిజెఏసి నాయకులు ఎం సత్యనారాయణ, గుర్రపు యాకాంబ్రం, నూకల ఉపేందర్, వల్లెపు శ్రీనివాస్, జిల్లా యాకయ్య, మాదాసు రమేష్, పోతరాజు రవి పాల్గొన్నారు.

## అనారోగ్యంతో హోంగార్డు మృతి

*గూడూరు, నవంబర్ 12, ప్రభాతవార్త*



పోలీస్‌శాఖలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న గూడూరుకు చెందిన రాజపేట సతీష్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సతీష్ వైద్య చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, స్థానిక పలువురు రాజకీయ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సతీష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## సదరం సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మేకల యాదన్న యాదవ్

*మిర్యాలగూడ, నవంబర్ 12 ప్రభాతవార్త*

ఈ నెల 17న నల్గొండ జిల్లా కేంద్రం నాగార్జున కళాశాలలో జరగనున్న యాదవ సదరం సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమ్మేళనం నిర్వహకులు యాదవ బలగం జిల్లా అధ్యక్షులు మేకల యాదన్న యాదవ్, కార్యనిర్వాహకులు దొంగరి శివ కుమార్ యాదవ్ లు కోరారు. బుధవారం స్థానిక బీసీ భవన్ లో సదరం సమ్మేళనం వాల్ పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. యాదవ సంస్కృతి, సంప్రదాయాలు వివరించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో యాదవ సోదరులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, దార మల్లేష్ యాదవ్, చిర్ర మల్లయ్య యాదవ్, గంగుల బిక్షం యాదవ్, చె గొండి మురళి యాదవ్, లింగయ్య యాదవ్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దశరథ నాయక్, డాక్టర్ రాజు సామాజికవేత్త, జవాజి సత్యనారాయణ యాదవ్, లింగంపల్లి చిరంజీవి, ఊరిబండి శీను యాదవ్, చి మట శ్రీనివాస్ యాదవ్, కొండా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

డీసీపీ అక్షాంశ్ యాదవ్

*భువనగిరి రూరల్ నవంబర్ 12 ప్రభాతవార్త:*



భువనగిరి డివిజన్ పరిధిలోని రౌడీ షీటర్లు సమాజ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే శాఖ పరంగా కఠిన చర్యలు తప్పవని డిసిపి అక్షాంశ్ యాదవ్ హెచ్చరించారు. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీ మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీసీపీ అక్షాంశ్ యాదవ్ మాట్లాడుతూ తెలిసో తెలియకో పలు కేసులలో రౌడీ షీటర్లుగా ఉన్న వారంతా ఏ విధమైన క్రిమినల్ లేదా సమాజ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనకూడదని సూచించారు. గత కొంతకాలంగా సత్ప్రవర్తనతో కలిగి ఉండి కుటుంబ సభ్యులతో కలిసి జీవించాలనుకునే వారి పట్ల రౌడీ షీట్లు ఎత్తివేస్తామని తెలిపారు. అలా కాదని చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠినమైన కేసులు నమోదు చేయడంతో పాటు, అవసరమైతే ప్రివెంటివ్ డిటెన్షన్ (పి డి) యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్లలో ఉన్న రికార్డులను ఆయన స్వయంగా పరిశీలించి, రౌడీ షీటర్లు, డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు అనుమానిత వ్యక్తులపై కఠిన నిఘా పెట్టాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు దిశానిర్దేశం చేశారు. సుమారు 80 మంది రౌడీషీటర్లు హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ రాహుల్ రెడ్డి, పట్టణ, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లు రమేష్, చంద్రబాబు నాయుడు, సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

*అడ్డగూడూరు, నవంబర్ 12 ప్రభాతవార్త:*

రైతులు సాగు చట్టాలపై అవగాహన కలిగి ఉండి పంటలు సేద్యం చేయాలని రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్ అన్నారు. సాగు న్యాయ యాత్రలో భాగంగా లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం అడ్డగూడూరు పట్టణ కేంద్రంలోని రైతువేదికలో ఖైరైతులకు చట్టాలను చుట్టం చేయడమే లక్ష్యంతో అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని రైతులకు పలు అంశాల పట్ల అవగాహన కల్పించారు.

## ప్రణాళికతో... బోధన జరగాలి

: ఎం ఈ వో

*కొత్తగూడ నవంబర్ 12 ప్రభాతవార్త :*



ప్రణాళిక ఆధారంగా బోధన జరగాలని ఎంఈవో గుమ్మడి లక్ష్మీ నారాయణ అన్నారు. మండలంలోని గుంజేడు డీఎన్ టీ పీఎస్ ప్రభుత్వ పాఠశాలను బుధవారం తనిఖీ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయులు బోధన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. పాఠ్య ప్రణాళిక ఆధారంగా బోధన జరిగినపుడే... విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు మెరుగు పడుతాయన్నారు. అనంతరం కొత్తగూడలోని ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయుల బోధన తీరుపై సూచనలు చేశారు. అదే విధంగా విద్యార్థులను కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం కాకుండా, గ్రంథాలయ పుస్తకాలు వైపు ఆకర్షతులను చేయాలన్నారు. దీన్ని వల్ల విద్యార్థులలో పఠన సామర్థ్యం అభివృద్ధి చెందుతుందని సూచించారు. అనంతరం ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలన యాప్ లో వివరాలను నమోదు చేశారు. కార్యక్రమంలో సి ఆర్ పి ఉపేందర్ ఉన్నారు.

## గొర్రెల కాపరి పై పెంపుడు కుక్క దాడి

*కొత్తగూడ నవంబర్ 12 ప్రభాతవార్త :*



బొడ్డు చంద్రయ్య గొర్రెల కాపరి పై తన పెంపుడు కుక్క దాడి చేసిన సంఘటన మండలం లోని పెగడపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. బాధి తుడు తెలిపిన ప్రకారం వివరాలు ఎలా వున్నాయి. జంగాలపల్లి పాడు అడవిలో మేతకు వెళ్లిన గొర్రెలతో పాటు పెంపుడు కుక్క వెటగాళ్లు అడవి జంతువుల కోసం అమర్చిన ఉచ్చుల్లో చిక్కుకుంది. గొర్రెలను ఉచ్చు నుండి తీసి తన పెంపుడు కుక్కను కూడా ఉచ్చు నుండి తప్పించే క్రమంలో బెదిరిన కుక్క చంద్రయ్య పై దాడి చేసి చేతిని నుజ్జు నుజ్జు చేసిందన్నారు. తీవ్రంగా గాయపడిన అతన్ని నర్సంపేటకు తరలించారు.

# నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు

**- ఐకేపీ నిర్వాహకులపై కలెక్టర్ ఆగ్రహం**

**- చదువు - ఆరోగ్యం రెండూ ముఖ్యమే**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**బచ్చన్నపేట, నవంబరు 12 ప్రభాతవార్త :**



ప్రతీవిషయంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులకు చర్యలు ఉంటాయని ఐకేపి, కెజివిబిపి, మోడల్ పాఠశాల, వైద్యశాఖ, విద్యశాఖ, రెవెన్యూ శాఖ అధికారులను జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా హెచ్చరించారు. బుధవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా బచ్చన్నపేట మండలంలో విస్తృతంగా పర్యటించి పలు తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా తమ్మడపల్లి గ్రామంలో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని సందర్శించి తేమశాతం వచ్చిన ధాన్యంను వెంటనే కొనాలని ఆలస్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యంతెచ్చిన రైతులుకూడా వారి ధాన్యన్ని ఆరబెట్టుకొని తేమశాతం రాగానే త్వరగా కొనుగోలు అయ్యేలా కేంద్రాలలోనే అందుబాటులో ఉండాలన్నారు. బచ్చన్నపేట ఐకేపీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ నిర్వాహకులపైన తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా రిజిస్టర్‌లను సక్రమంగా నిర్వహించని కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయని వారిపై చర్యలకు ఆదేశించారు. కేజీవీబీ పాఠశాలలో మెనూప్రకారం మధ్యాహ్నభోజనం పెడుతున్నరా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతికి సంబందించి సిలబస్ ఎంతవరకు వచ్చింది. పరీక్షలకు సంబందించిన యాక్షన్‌ప్లాన్ గురించి అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలకు ఇప్పటి నుండే ఒక షెడ్యూల్ పెట్టుకొని చదవాలని మీరు బాగా చదివి మార్కులు తెచ్చుకుంటేనే జిల్లాకి మంచిపేరు వస్తుందని తెలిపారు. బాగా తినాలని చదువును, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దన్నారు. దిక్సూచి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అన్ని పరీక్షలు చేశారా లేదా అని ప్రిన్సిపల్‌ని అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సిని సందర్శించి ముందుగా స్టాఫ్ హాజరును అలాగే వివిధ రకాల టీకాల, మందుల నిల్వలను పరిశీలించారు. చలితీవ్రత నేపథ్యంలో ఓపికి వచ్చే ప్రతీఒక్కరికి రక్త పరీక్షలు చేయాలని సూచించారు. పీహెచ్‌సి లో అందుతున్న వైద్యంగురించి ఆరా తీశారు. డాక్టర్‌లు సమయానికి వస్తున్నారా బాగా చూస్తున్నారా భోజనం ఎలా ఉంటుందని రోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూపరంగా ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు. ఈకార్యక్రమం మండల తహసీల్దార్ రామనుజచారి, వివిధ శాఖల అధికారులు, సివిల్ సప్లయ్, మార్కెటింగ్, మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వం ఆకాంక్ష

**-మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో మారుమూల ప్రాంతాల్లో కార్పోరేట్ స్థాయి విద్యా..**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-మహిళా సంఘాలకు వయాట్రీస్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో కుట్టుమిషన్ల పంపిణీ**

మహదేవపూర్, నవంబర్ 12, ప్రభాతవార్త





మారుమూల ప్రాంతాల్లో కార్పోరేట్ స్థాయి విద్యాభివృద్ధికి పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం మహాదేవపూర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డ్యుయల్ డెస్కులు, ఆదివాసీ గిరిజన భవనంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వయాట్రీస్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో కలెక్టర్ మాట్లాడుతూ..మారుమూల ప్రాంతాల్లోనూ కార్పొరేట్ స్థాయి విద్యా సౌకర్యాలను అందించేందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులకు డ్యూయల్ డెస్కులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చాలా యాక్టివ్‌గా పనిచేస్తున్నారని అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కాటారం డివిజన్ పరిధిలోని 26 పాఠశాలలకు మొదటి విడతలో 226, రెండో విడతలో 56 డ్యూయల్ డెస్క్ లు అందచేసినట్లు తెలిపారు. తదుపరి ఆదివాసీ గిరిజన భవనంలో మహిళా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళల ఆర్థిక పురోగతికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిర మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. కుట్టుమిషన్లు పొందిన మహిళలు కుట్టులో నైపుణ్యం నేర్చుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడి విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టిస్తుండగా, భవిష్యత్తులో బయట కూడా ఆర్డర్లు తీసుకునేంత స్థాయికి చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సంఘాలు ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని సూచించారు. నాలుగు నెలల తర్వాత ఇంపాక్ట్ స్టడీ నిర్వహించి నివేదిక సమర్పించాలని డిఆర్డీఓ ను ఆదేశించారు. సీఎస్ఆర్ నిధులతో డ్యూయల్ డెస్క్ లు, కుట్టు మిషన్లు అందించివయాట్రీస్ ప్రతినిధి హనీష్ ను అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, డీఆర్డీఓ బాలకృష్ణ, ఎంపీడీవో రవీంద్రనాథ్, సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి, వయాట్రీస్ సంస్థ ప్రతినిధి హనీష్, సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ బన్సోడ రాణిబాయి-రామారావు, మాజీ జడ్పీటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్, ఎంపీటీసీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ కార్యశాల పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

నర్సంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేట, ఎస్.కే.వి.టి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజమండ్రి సంయుక్తంగా ఈడీయూయూఎంఈఎన్‌టియు సరయు ఎడ్యుకేషనల్ ప్రో, వెంకట్స్ టైమ్ అనే సంస్థల సౌజన్యంతో ఇంటర్నేషనల్ ఇంటెన్సీస్ థీసిస్ రైటింగ్ వర్క్ షాప్ అనే అంశంపై ఈ నెల 16 నుండి 30 వరకు నిర్వహిస్తున్న 15 రోజుల అంతర్జాతీయ కార్యాశాలను ఆన్లైన్ విధానంలో కొనసాగించే పోస్టర్‌ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ ప్రోగ్రామ్ చీఫ్ పాట్రన్ అయిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ను కన్వీనర్ ఎంఎంకే రహీముద్దీన్‌లను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నతమైన విలువలతో కూడి ఉన్నాయని ఇలాంటి కార్యక్రమాలు పరిశోధన విద్యార్థులకు ఉపయోగకరంగాను విద్యావేత్తలు పరిశోధక పత్రాలను సమర్పించడంలో ఉపయోగకరంగా ఉంటాయని, ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని తమ యొక్క నైపుణ్యాలను మెరుగుపరుచుకొని తమ యొక్క పరిశోధనలలో అగ్రగామిగా ఉండాలని ఆకాక్షి స్తున్నానుఅని తెలియజేశారు. మారుమూల ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇలాంటి ఉన్నతమైన అంతర్జాతీయ స్థాయిలో వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నందుకు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్, ఆంగ్ల విభాగపతి ఎంఎంకె రహీముద్దీన్ ను శుభాకాంక్షలు తెలియజేశారు.

# యువత విద్యతో పాటు సామజిక అంశాల్లో భగస్వాములు కావాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ**





**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**

నేటి సమాజంలో యువత విద్యతో పాటు సామాజిక అంశాల్లో భాగస్వాములు కావాలని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ అన్నారు. బుధవారం స్థానిక జిల్లాపరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి జిల్లాస్థాయి యువజన ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలోని యువతీ యువకులు వివిధ సామాజిక అంశాలు, విద్య, క్రీడా, సాంస్కృతిక, వ్యాసరచన, జానపద నృత్యం తదితర అంశాల్లో జిల్లాస్థాయి నుండి వచ్చిన యువతీ యువకులు తమ ప్రతిభను కనబర్చడానికి ఒక మంచి వేధికగా ఉంటుందన్నారు. క్రీడల ద్వారా మానసికంగా, శారీరకంగా ధృఢంగా ఉండి ఎలాంటి పరిస్థితులైన ఎదుర్కొవడానికి దొహదపడుతాయని అన్నారు. అనంతరం డిఈవో దక్షిణమూర్తి, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, జిల్లా క్రీడల అధికారిణి జ్యోతి, సైన్స్ అధికారి అప్పారావులు మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు అప్పారావు, శ్యామలాదేవి, కీర్తనరెడ్డి, సురేష్, శ్రీరాములు, శ్రీలత, సునిత, నహీం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ స్మరణ సభ

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 12 ప్రభాతవార్త :**



కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రముఖ కవి, గేయ రచయిత అందెశ్రీకి స్మరణ సభ నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగు విభాగాధిపతి డా.మామిడి లింగయ్య మాట్లాడుతూ అందెశ్రీ కవిత్వం తెలంగాణ భాష, భావజాలం, సాంస్కృతిక మన్ననలకు ప్రతీక, అందెశ్రీ సాహిత్యం ప్రజా చైతన్యానికి అద్దం పట్టినదని, ఆయన పద్యం ప్రతి సామాన్యుడి నోటి మాటగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. కేయూ పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రరాజు మాట్లాడారు. డా.కర్రె సదశివ్ డా.సంగాల కోమల, డా.బానోత్ స్వామి పరిశోధక విద్యార్థులు, పీజి విద్యార్థులు పాల్గొన్నారు.